Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

గురువారం, సెప్టెంబరు 4, 2025



## దశాబ్దాల కృషిని ట్రంప్ నాశనం చేశారు



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై భారతీయ అమెరికన్, కాంగ్రెస్ సభ్యుడు రో ఖన్నా విమర్శలు గుప్పించారు. భారత్‌పై భారీ సుంకాలు విధించి దశాబ్దాలుగా ఇరుదేశాల మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని నాశనం చేశారని ఆగ్రహంవ్యక్తం చేశారు. దశాబ్దాల పాటు చేసిన కృషి ఒక్క సుంకాల వల్ల తుడిచి పెట్టుకుపోయిందన్నారు. అరుదైన అత్యవసర పరిస్థితి అంటూ హెచ్చరించారు




## రెండు శ్లాబుల విధానానికి
# ఏకగ్రీవ ఆమోదం

- ఈ నెల 22 నుంచి అమల్లోకి
- జీఎస్‌టీ కౌన్సిల్ కీలక నిర్ణయాలు
- ఇక బ్రెడ్లు, బన్ను, చపాతీ, పరోటా చౌక
- గణనీయంగా తగ్గనున్న వాహన ధరలు
- ఎలక్ట్రిక్ వాహనాలపై 5శాతం పన్ను..
- టూత్‌పేస్ట్, షాంపూలు, సబ్బులు, హెయిర్ ఆయిల్‌పై 5%
- సిగరెట్లు, గుట్కాలు, కూల్‌డ్రింక్స్ విలాస వస్తువులపై 40%

న్యూఢిల్లీ: సామాన్య, మధ్యతరగతి ప్రజలపై ధరల భారం దించుతూ జీఎస్‌టీ మండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. స్వాతంత్ర్య దినోత్సవంనాడు ప్రధాని ప్రకటించిన దీపావళి కానుక దసరాకు ముందే వచ్చింది. చపాతీ, పరోటా, బ్రెడ్లు, బన్నులపై జీఎస్‌టీని పూర్తిగా తొలగించాలని బుధవారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అధ్యక్షతన భేటీ అయిన జీఎస్‌టీ కౌన్సిల్ నిర్ణయించింది. అంతేకాదు కుటుంబాలకు ఆధారమైన ఆరోగ్య, జీవిత బీమాపై ప్రస్తుతమున్న 18 శాతం జీఎస్‌టీని ఎత్తివేయనుంది. దీంతో ఆ మేరకు వాటి ప్రీమియంలు తగ్గనున్నాయి. ఇకపై జీఎస్‌టీలో 5, 18 శాతం పన్ను శ్లాబులే ఉంటాయి. 12 శాతం, 28 శాతం శ్లాబుల్లోని వస్తువులు 5, 18 శాతం శ్లాబుల్లోకి మారనున్నాయి. బంగారం, వెండి, వజ్రాభరణాలపై ప్రత్యేక పన్ను రేటు 3 శాతం ఇక ముందూ కొనసాగనుంది. సెప్టెంబర్ 22 నుంచే (దేవీ నవరాత్రి వేడుకలు మొదలయ్యే రోజు) కొత్త రేట్లు అమల్లోకి రానున్నాయి. కేంద్రం ప్రతిపాదనలకు

(మిగతా 2వ పేజీలో)

# హరీశ్, సంతోష్ మేక వన్నె పులులు..



### మీడియా సమావేశంలో కల్వకుంట్ల కవిత

- మా కుటుంబం, తెలంగాణ మంచి కోరుకునే వాళ్లు కాదు
- వాళ్లను పక్కన పెడితేనే పార్టీ బతికి బట్ట కడుతుంది
- నన్ను పార్టీ నుంచి బయటకు పంపి బలి చేశారు..ఇది ఇంతటితో ఆగదు
- నాన్న కేసీఆర్‌కు, రామన్నకు కూడా ఇలాంటి ప్రమాదమే పొంచి ఉంది
- మా కుటుంబం విచ్ఛిన్నమైతే వారికి అధికారం వస్తుంది కాబట్టే కుట్ర
- హరీశ్ వల్లే ఈటల, జగ్గారెడ్డి తదితరులు పార్టీ వదిలి వెళ్లారు
- కేసీఆర్ ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని కోరుకుంటున్నానన్న కవిత
- నాన్నా.. మీ చుట్టూ ఏం జరుగుతోందో చూసుకోండి అంటూ హితవు
- ఎమ్మెల్సీ పదవికి, బీఆర్ఎస్ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడి

హైదరాబాద్: 'బీఆర్ఎస్ పార్టీని హస్తగతం చేసుకునేందుకు హరీశ్‌రావు, సంతోష్‌రావు కుట్ర చేస్తున్నారు. అందులో భాగంగా నన్ను పార్టీ నుంచి బయటకు పంపారు..' అని ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. 'నాన్నా.. దయచేసి మీ చుట్టూ ఏం జరుగుతోందో చూసుకోండి. నేను కూడా మీలా ముక్కుసూటి మనిషిని కాబట్టి నన్ను పార్టీ నుంచి బయటకు పంపి బలి చేశారు. రేపు మీకూ, రామన్నకు కూడా ఇలాంటి ప్రమాదమే పొంచి ఉంది..' అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి తనను సస్పెండ్ చేసిన నేపథ్యంలో బుధవారం తెలంగాణ జాగృతి కార్యాలయంలో కవిత మీడియాతో మాట్లాడారు. పార్టీ ద్వారా తనకు లభించిన ఎమ్మెల్సీ పదవితో పాటు బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌కుమార్‌పై సంచలనాత్మక ఆరోపణలు చేశారు. ముఖ్యాంశాలు ఆమె మాటల్లోనే..

**మా కుటుంబం బాగుండటం వారికిష్టం లేదు..**

కేసీఆర్, కేటీఆర్‌తో నాది కుటుంబ, రక్త సంబంధం. పదవులు, పార్టీతో ముడిపడిన బంధం కాదు. కానీ పార్టీలో ఉంటూ డబ్బులు సంపాదించుకుని వ్యక్తిగత లబ్ధి పొందాలని భావించే వ్యక్తులకు మేము బాగుండటం ఇష్టం లేదు. మా కుటుంబం విచ్ఛిన్నమైతేనే వారికి అధికారం వస్తుంది కాబట్టి నన్ను బయటకు నెట్టారు. ఇది ఇంతటితో ఆగదు అని దైవ సమానులు కేసీఆర్‌కు విజ్ఞప్తి చేస్తున్నా.

**వారిళ్లల్లో బంగారం ఉంటే బంగారు తెలంగాణ అవుతుందా?**

నాకు జన్మనిచ్చి, ప్రాణభిక్ష పెట్టిన నా తండ్రి చిటికెన వేలు పట్టుకుని తెలంగాణ ఉద్యమంలోకి వచ్చిన నేను సామాజిక తెలంగాణ కోరుకోవడం కొందరికి నచ్చలేదు. హరీశ్‌రావు, సంతోష్ నాపై పనికట్టుకుని సామాజిక తెలంగాణ పేరిట పార్టీ పెడుతున్నట్లు ప్రచారం చేశారు. హరీశ్, సంతోష్ ఇళ్లల్లో బంగారం ఉంటే బంగారు తెలంగాణ అవుతుందా? నేను అక్రమ కేసుల్లో తీహార్ జైలులో ఐదు నెలల పాటు గడిపి బయటకు వచ్చిన తర్వాత 47 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ అనుమతితో గులాబీ కండువా కప్పుకుని అనేక ప్రజా సమస్యలు, అంశాలపై పోరాటం చేశా.

**వారిని ఎందుకు క్షమిస్తున్నారన్నదే నా ఆవేదన**

నా మీద జరుగుతున్న కుట్రల విషయంలో

(మిగతా 2వ పేజీలో)



### ప్రపంచంలో అత్యంత పెద్ద కుంభకోణం
# కాళేశ్వరం స్కాం

- కాళేశ్వరం స్కాం విషయంలో కాంగ్రెస్ ద్వంద్వ విధానాలు పాటిస్తోంది
- బీఆర్ఎస్ స్కాంలను నిరూపించడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైంది
- బీజేపీ లీగల్ టీం పవర్ ఫుల్
- విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందంపై సీబీఐ విచారణ ఎందుకు అడగడం లేదు?
- ఫార్ములా ఈ రేస్ స్కాం, ఫోన్ ట్యాపింగ్, గొర్రెల స్కాంపై సీబీఐ విచారణకు సిద్ధమా?
- కష్టపడే వాళ్లకు పదవులు దక్కుతాయనడానికి రామచంద్రరావే నిదర్శనం
- కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అత్యధిక సీట్లను గెలిపించి బాధ్యత నాదే
- బీజేపీ అభ్యర్థిని ఎంపీటీసీగా గెలిపించే గ్రామానికి రూ.5 లక్షల నజరానా
- బీజేపీ జడ్పీటీసీని గెలిపించే మండలానికి రూ.10 లక్షల నజరానా
- వచ్చే మార్చి నాటికి నక్సలిజాన్ని నిర్మూలించి తీరుతాం.
- కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పోలింగ్ బూత్ అధ్యక్ష, కార్యదర్శుల సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వాఖ్యలు

కరీంనగర్, సెప్టెంబర్ 03(వాయిస్ టుడే)

ప్రపంచంలో అత్యంత పెద్ద కుంభకోణం కాళేశ్వరం స్కాం అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కేసీఆర్ బిడ్డ కవిత కూడా కాళేశ్వరంలో అవినీతి జరిగిందని అంగీకరించిందన్నారు. కాళేశ్వరం విచారణ విషయంలో కాంగ్రెస్ పార్టీ డబుల్ గేమ్ ఆడుతోందన్నారు. అసెంబ్లీలో సీబీఐ విచారణ చేయాలని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం... హైకోర్టులో మాత్రం సరైన వాదనలు విన్పించకుండా బీఆర్ఎస్ కు రిలీఫ్ వచ్చేలా చేశారన్నారు. బీఆర్ఎస్ నేతలు చేసిన స్కాంల విషయంలో ఎడతెరిపి లేని విచారణలతో జాప్యం చేస్తూ దోషులు తప్పించుకునేలా చేస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ కొనుగోళ్ల అక్రమాలపై నివేదిక వచ్చినా ఇప్పటి వరకు

(మిగతా 2వ పేజీలో)

# బుద్ధి ఉన్నోడెవరైనా వారి వెనకాల ఉంటారా?

- నేను నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల వెంటే ఉంటా
- మీ కుల, కుటుంబాల వివాదంలోకి మమ్మల్ని లాగొద్దు
- వాళ్లకు వాళ్లే కడుపులో కత్తులు పెట్టుకొని కౌగిలించుకుంటున్నారు
- బిఆర్ఎస్‌లో 'పంచాయితీ'లపై సిఎం రేవంత్ ఘాటు వ్యాఖ్యలు
- పెండింగ్ ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేస్తాం.. పాలమూరులో సిఎం రేవంత్



మహబూబ్‌నగర్ : బిఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న రాజకీయ పరిణామా లు, కవిత సస్పెన్స్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటిసారిగా స్పందించారు. చెత్తగాళ్ల వెనుక నే నెందుకుంటానని బిఆర్ఎస్ నేతలు హరీశ్‌రావు, సంతోష్, కవితను ఉద్దేశించి సిఎం ఘాటుగా స్పం దించారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా, ముసాబ్‌పేట మండలం, వేముల గ్రామంలో ఎస్‌జిడి ఫార్మాకోజెంట్ ప్రైవేట్ లిమిటెడ్ రెండవ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. 'బిఆర్ఎస్ నేతలు ఒకప్పుడు ఏ రాజకీయ పార్టీని

(మిగతా 2వ పేజీలో)



# కలిసికట్టుగా సాగుదాం

- మనస్పర్థలు పక్కనబెట్టి పనిచేద్దాం
- కాంగ్రెస్ మోసాలు, బీజేపీ ముప్పును ప్రజలకు వివరించాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు
- బీఆర్ఎస్‌లోకి మణుగూరు కాంగ్రెస్ నేతలు

హైదరాబాద్: పార్టీ నాయకులు, కార్యకర్తలు చిన్నచిన్న మనస్పర్థలు పక్కనపెట్టి కలిసికట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు, రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటేందుకు కృషి చేయాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పిలుపునిచ్చారు. కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవడం ద్వారానే రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టడం సాధ్యమవుతుందని అన్నారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలు, బీజేపీతో రాష్ట్రానికి పొంచి ఉన్న ముప్పును ప్రజలకు వివరించాలని సూచించారు. ఎర్రవల్లి నివాసంలో బుధవారం పినపాక నియోజకవర్గం మణుగూరుకు చెందిన

(మిగతా 2వ పేజీలో)

# విద్యార్థులతో టీచర్లూ భోజనం!



ఫుడ్ పాయిజన్ సమస్యకు ఇదే పరిష్కారం: హైకోర్టు

# 6న గణేశ్ నిమజ్జనానికి అమిత్‌షా



# రెండు శ్లాబుల విధానానికి ఏకగ్రీవ ఆమోదం



అన్ని రాష్ట్రాలు ఏకగ్రీవంగా మద్దతు తెలిపినట్టు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. "సామాన్యుడిని దృష్టిలో పెట్టుకుని ఈ సంస్కరణలు చేపట్టాం. సామాన్యులు రోజువారీ వినియోగించే అధిక శాతం వస్తువులపై పన్ను రేట్లు గణనీయంగా తగ్గనున్నాయి. కార్మికుల ఆధారిత రంగాలకు చక్కని మద్దతు లభిస్తుంది. రైతులు, వ్యవసాయ రంగం, ఆరోగ్య రంగం ప్రయోజనం పొందుతాయి. ఆర్థిక వ్యవస్థలోని కీలక చోదకాలకు ప్రాధాన్యం ఇచ్చాం"అని మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. వ్యాపార నిర్వహణ సైతం సులభతరం అవుతుందని, నిబంధనల అమలు సరళంగా మారుతుందన్నారు. తాజా పన్ను శ్లాబుల క్రమబద్ధీకరణతో రూ.48,000 కోట్ల ఆదాయం తగ్గిపోనుందని, ద్రవ్యపరంగా దీన్ని ఎదుర్కోగలమని కేంద్ర రెవెన్యూ కార్యదర్శి అరవింద్ శ్రీవాస్తవ తెలిపారు. ఈ నిర్ణయాలతో దేశీ వినియోగం మరింత పెరుగుతుందన్నది కేంద్ర ప్రభుత్వం అంచనా. మన జీడీపీలో 61.4 శాతం వినియోగం రూపంలోనే సమకూరుతుండడం గమనార్హం. జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి వచ్చిన రెండో ఏడాదిలో జీడీపీ వృద్ధి 0.5 శాతం మేర అదనంగా నమోవుతుందని ఆర్థిక వేత్తల అంచనా. భారత ఉత్పత్తులపై అమెరికా విధించిన 50 శాతం టారిఫ్‌లు దేశ ఆర్థిక వృద్ధిని 0.20%-%0.50 శాతం ప్రభావితం చేస్తాయన్న ఆందోళనలు నెలకొనగా.. జీఎస్టీ సంస్కరణలతో ఈ ప్రభావం సమసిపోనుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం బ్రాండెడ్ బ్రెడ్, బ్రెడ్ ఉత్పత్తులపై 5%-%18 శాతం మేర జీఎస్టీ అమల్లో ఉండగా ఇది తొలగిపోనుంది. పరాటాపై 18 శాతం, చపాతీ, యూహెచ్‌టీ పాలపై 5 శాతం రేటును ఎత్తివేయనున్నారు. నిత్యావసరాలైన టూత్‌పేస్ట్, టూత్ బ్రష్‌లు, టాల్కమ్ పౌడర్, షాంపూలు, సబ్బులు, హెయిర్ ఆయిల్, బటర్, నెయ్యి, మాంసం, బిస్కెట్లతో పాటు షుగర్ కన్ఫెక్షనరీ, జామ్, ఫ్రూట్ జెల్లీలు, డ్రై నట్స్, ఐస్‌క్రీమ్, పండ్ల రసాలు, కార్న్‌ఫ్లెక్స్ తదితర ఉత్పత్తులపై 18 శాతం జీఎస్టీ 5 శాతానికి తగ్గిపోనుంది. ఇక వంటింటి వస్తువులు, గొడుగులు, సైకిళ్లు, వెదురు ఫర్నీచర్ వస్తువులు, ఫీడింగ్ బాటిళ్లు, టూత్ పౌడర్‌పై పన్ను 12 శాతం నుంచి 5 శాతానికి దిగిరానుంది. ఇంటి నిర్మాణంలోకి వినియోగించే సిమెంట్‌పైనా పన్ను 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గనుంది. 350 సీసీ ఇంజన్ సామర్థ్యం వరకు ఉన్న ద్విచక్ర మోటారు వాహనాలు, ఏసీలు, డిష్‌వాషర్లు, టీవీలు (32 అంగుళాలకు పైన) తదితర ఎలక్ట్రానిక్స్ వస్తువులపైనా ధరల భారం 28 శాతం నుంచి 18 శాతానికి దిగిరానుంది. ప1,200 సీసీ, 4,000 ఎంఎం పొడవు మించని పెట్రోల్, ఎల్‌పీజీ, సీఎన్‌జీ వాహనాలు, 1,500 సీసీ వరకు ఉన్న డీజిల్ వాహనాలపైనా పన్ను రేటు 18 శాతానికి తగ్గనుంది. 1,200 సీసీ నుంచి 4,000 ఎంఎం కంటే పొడవైన మోటారు వాహనాలు, 350సీసీకి పైన ద్విచక్ర వాహనాలు, ఎయిర్‌క్రాఫ్ట్‌లు (వ్యక్తిగత వినియోగానికి), రేసింగ్‌కార్లు, క్యాసినోలు/గ్యాంబ్లింగ్/గుర్రపు పందేలు/లాటరీలపై 40 శాతం పన్ను రేటు అమలవుతుంది. ఎలక్ట్రిక్ వాహనాలపై ఎప్పటి మాదిరే 5 శాతం పన్ను కొనసాగనుంది.

## విద్యార్థులతో టీచర్లూ భోజనం!

హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల్లో విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు అక్కడే భోజనం చేసేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టం చేసింది. ఫుడ్ పాయిజన్ (కలుషితాహారం) ఘటనల సమస్యను ఇది పరిష్కరిస్తుందని అభిప్రాయపడింది. నాణ్యతపై వారు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందని వ్యాఖ్యానించింది. ప్రతీ స్కూల్ విద్యార్థికి ఎంత మొత్తంలో ఆహారం ఇస్తారు? ఏమేమి ఇస్తారు? ఎలా అందిస్తారు? న్యూట్రిషన్ ఎలా లెక్కిస్తారు?.. ఇలా పూర్తి వివరాలతో స్థాయి నివేదికను అందజేయాలని ఆదేశించింది. శ్రమను గౌరవించే గుణం అలవడాలంటే ముందు కష్టం తెలియాలని.. విద్యార్థులు పాఠశాల పనుల్లో భాగస్వామ్యమైతే తప్పేంటని ప్రశ్నించింది. చిన్నతనం నుంచే వారికి తమ పనులు తాము చేసుకోవడం అలవాటు చేయాలని సూచించింది. ఈ కేసుకు సంబంధించిన తదుపరి విచారణ ఈ నెల 19కి వాయిదా వేసింది. ప్రభుత్వ పాఠశాలల్లో అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని, ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు కమిటీని నియమించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ హెల్ప్ ది పీపుల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు కీతినీడి అఖిల్ శ్రీ గురు తేజ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఫుడ్ పాయిజన్ కేసులకు సంబంధించిన వివరాలు సమర్పించేలా సర్కార్‌ను ఆదేశించాలని కోరారు.

## హరీశ్, సంతోష్ మేక వన్నె పులులు..

తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ పెట్టి చెప్పినా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించలేదు. మీ చెల్లి, మహిళా ఎమ్మెల్సీని అయిన నాపై కుట్రలు జరుగుతున్నాయంటే 'బేటా ఏమైంది?' అని నాకు ఫోన్ చేయరా? కేసీఆర్ నుంచి నేను స్పందన కోరుకోలేదు, కానీ మీరు స్పందించాలి కదా. రామన్నా.. నా మీద ఎవరేం చెప్పారో తెలియదు. నా ప్రాణం పోయినా కేసీఆర్, కేటీఆర్‌కు హాని జరగాలని కోరుకునే ఆడపిల్లను కాదు. ఎన్ని జన్మల పుణ్యముంటే కేసీఆర్ లాంటి తండ్రి నాకు దొరికాడు. కానీ పార్టీకి ద్రోహం చేస్తున్న వారిని ఎందుకు క్షమిస్తున్నారన్నదే నా ఆవేదన. హరీశ్‌రావు, సంతోష్‌ల అవినీతి వల్లే మా నాన్న కేసీఆర్‌పై సీబీఐ విచారణ వచ్చింది. హైదరాబాద్- ఢిల్లీ విమాన ప్రయాణంలో సీఎం రేవంత్‌ను హరీశ్ కలిసి కాళ్లు పట్టుకున్న నాటి నుంచి మా కుటుంబాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు మొదలయ్యాయి. హరీశ్‌రావుకు సంబంధించిన పాల వ్యాపారం, రంగనాయక సాగర్ వద్ద భూ ఆక్రమణలు, మాజీ ఎంపీ సంతోష్‌పై మద్యం షాపుల కేసు తదితరాలన్నీ రేవంత్‌తో ఉన్న అవగాహన వల్లే తెరమరుగయ్యాయి. హరిత హారానికి నకిలీ కార్యక్రమం గ్రీన్ ఇండియా చాలెంజ్ పేరిట సినీ నటులను మోసపూరితంగా రప్పించి అటవీ భూములను కొల్లగొట్టేందుకు సంతోష్ ప్రయత్నించాడు. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన సంతోష్ అనుచరుడు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి మోకిలలో రూ.750 కోట్ల బ్లూఫిన్ విల్లా ప్రాజెక్టు చేస్తున్నారు. సంతోష్‌ను మరో ఎమ్మెల్సీ నవీన్‌రావు తన గురువుగా చెప్పుకుంటున్నాడు. ఏసీబీకి వీరి అడ్రస్‌లు దొరకడం లేదా? రేవంత్ ప్రభుత్వంపై బరిగీసి కొట్లాడుతున్నందుకే మా కుటుంబంపై కుట్రలు జరుగుతున్నాయి. శ్రవణ్‌రావుతో కలిసి హరీశ్‌రావు, సంతోష్.. నా సిబ్బందితో పాటు కేటీఆర్, కేసీఆర్ ఫోన్లను కూడా ట్యాప్ చేయించారు. హరీశ్, సంతోష్ మీతో బాగున్నట్లు నటించవచ్చు. కానీ వాళ్లు మన కుటుంబం, తెలంగాణ మంచి కోరుకునే వారు కాదు. వాళ్లను పక్కన పెట్టి కార్యకర్తలను అక్కున చేర్చుకుని ప్రజల్లోకి వెళ్తేనే పార్టీ బతికి బట్ట కడుతుంది. హరీశ్ టీఆర్ఎస్ ఆరంభం నుంచి లేరు. టీడీపీ నుంచి కేసీఆర్ రాజీనామా చేసి బయటకు వస్తున్న సమయంలో రూ.కోటిన్నరతో వ్యాపారం చేసుకునేందుకు వెళ్లారు. 10 నెలల తర్వాత తిరిగి వచ్చిన హరీశ్‌ను క్షమించిన కేసీఆర్.. ఆయన ఎమ్మెల్యే కాకమునుపే మంత్రి పదవి ఇచ్చారు. హరీశ్‌రావు ట్రబుల్ షూటర్ కాదు.. బబుల్ షూటర్. ఆయనే ట్రబుల్స్ సృష్టించి వాటిని పరిష్కరించినట్లు చెప్పుకుంటారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో హరీశ్‌రావు 25 మంది ఎమ్మెల్యేలకు పార్టీ నిధితో పాటు అదనపు నిధులు కూడా ఇచ్చారు. కాళేశ్వరం అవినీతిలో సంపాదించిన సొమ్ముతో తన మనుషులు కొందరు ఎమ్మెల్యేలుగా ఉండాలనుకున్నారు. 2009లో కేటీఆర్‌ను ఓడించేందుకు హరీశ్ రూ.60 లక్షలు పంపారు. కేసీఆర్‌ను కూడా గజ్వేల్‌లో ఓడించాలని చూశారు. నిజామాబాద్ లోక్‌సభ స్థానం పరిధిలో ఎమ్మెల్యేలను ప్రభావితం చేసి నన్ను ఓడించారు. ఇలాంటి వారిని పక్కన పెట్టుకుని నన్ను బయటకు పంపితే పార్టీ బాగు పడుతుందా? ఈ రోజు నన్ను గాయపరిచిన ఆరడుగుల బుల్లెట్..రేపు కేసీఆర్, కేటీఆర్‌లో ఎవరిని గాయపరుస్తుందో? రామన్నా జాగ్రత్తగా ఉండండి. హంపిలో భేటీ అయిన కొందరు నేతలు అవమానకరంగా మాట్లాడి కేసీఆర్‌కు వెన్నుపోటు పొడిచేందుకు సిద్ధమైన సందర్భంలో కేటీఆర్ చేతులు పట్టుకుని హరీశ్ బ్రతిమిలాడారు. అక్కడ మాట్లాడిన వారిని పార్టీ నుంచి బయటకు పంపారు. అందులో భాగంగానే ఈటల రాజేందర్ బయటకు వెళ్లారు. హరీశ్ వల్లే జగ్గారెడ్డి, చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, రఘునందన్‌రావు, విజయశాంతి, విజయ రామారావు తదితరులు పార్టీ నుంచి బయటకు వెళ్లారు. దుబ్బాక, హుజూర్‌నగర్ ఉప ఎన్నికల్లో హరీశ్ వల్లే బీఆర్ఎస్ ఓటమి పాలైంది. పార్టీ ఉంటే ఎంత.. పోతే ఎంత? అని చేసిన వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నారు. కంప్యూటర్‌లో బీఆర్ఎస్ హార్డ్‌వేర్ అయితే తెలంగాణ జాగృతి సాఫ్ట్‌వేర్. తెలంగాణ జాగృతి ద్వారా పార్టీ అభి వృద్ధిలో నా కంట్రిబ్యూషన్ ఉంది. కేసీఆర్‌పై కొందరు ఒత్తిడి తెచ్చి నన్ను సస్పెండ్ చేయిం చారని నమ్ముతున్నా. కేసీఆర్ నిర్ణయాన్ని శిరసావహిస్తా. అయితే నా లేఖను లీక్‌ను లీక్ చేసిన వారిపై వంద రోజులు కావస్తున్నా ఎలాంటి చర్యలు లేవు. కేసీఆర్ సగం ఇడ్లీ తిన్నారనే సమా చారాన్ని కూడా లీక్ చేసే వ్యవస్థ అక్కడ ఉంది. నా కుటుంబంలో జరిగిన అనేక అంశాలు బయటకు చెప్పలేను. రాజకీయ అంశాలు మాత్రమే మాట్లాడుతున్నా. నిజానికి నా లేఖ లీక్ కా నంత వరకు నేను మాట్లాడలేదు. భవిష్యత్తులో అవసరమైన మరిన్ని విషయాలు బయట పెడ తా. హరీశ్ , సంతోష్ మేక వన్నె పులులు. వాళ్లను పార్టీలో కొనసాగిస్తే నష్టం జరుగుతుంది.


## బుద్ధి ఉన్నోడెవరైనా వారి వెనకాల ఉంటారా?

బతకనీయమన్నా రు. ఆనాడు అక్రమ కేసులు పెట్టి ఎంతోమందిని జైళ్లకు పంపించిన్రు%\%వాళ్లే ఇవాళ తన్నుకొని ఛస్తున్నారు. కడుపులో కత్తులు పెట్టుకొని కౌగిలించుకుంటున్నారు. ఎవరూ అక్కర లేకుండగానే వాళ్ల కు వాళ్లే పొడుచుకుంటున్నారు' అని ఎద్దేవా చేశా రు. అవినీతి సొమ్ము వచ్చిన తర్వాత ఆ సొమ్ముల పంపకాల్లో తేడాలొచ్చి వారికి వారే కొట్లాడుకుంటున్నారని, వారికి వారే యాసిడ్ దాడులు చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు. ఒకరు నవ్వుతూనే కడుపులో కత్తులు పెట్టుకొని నటించే పరిస్థితులు ఆ పార్టీలో దాపురించాయని, పాపం ఊరికే పోదని పెద్దలు చెప్పింద్రని, చేసుకున్న వాడికి చేసుకున్నంత మహానుభావా అని.. ఆ పాపాలు ఎక్కడికీ పోవని, కచ్చితంగా వెంటాడుతూనే ఉంటాయ,ని వారు అనుభవించి తీరాల్సిందేనని స్పష్టం చేశారు. ఆయన వెనుకాల ఈయన ఉన్నాడని, ఈయన వెనుకాల ఆయన ఉన్నాడని తనను అంటున్నారని, 'అసలు చెత్తగాళ్ల వెనుక నెనెందుకుంటాను, నేను నాయకుడిని.. ఉంటే ప్రజల వెంట ఉంటా, మా వారికి ముందు ఉంటూ తోడుగుంటాను. వారికి వారే కత్తులతో పొడుచుకొని హరీశ్‌రావు, సంతోష్ వెనుక రేవంత్ ఉన్నాడని ఒకరంటే లేదు ..లేదు.. కవిత వెనుక రేవంత్ ఉన్నాడని మరొకడు అంటున్నారు. వారందరూ దిక్కుమాలినోళ్లని తెలంగాణ ప్రజలు ఉతికి బండకేసి కొట్టారు. మీ వెనకాల ఎవరైనా బుద్ధి ఉన్నోడు ఉంటాడా? అన్నం తినేవాడు ఉంటాడా? నేను ఉండేది నాలుగుకోట్ల తెలంగాణ ప్రజల వెంట ఉంటాను. ఇంత పనికిమాలిన వాళ్ల వెంట ఎందుకుంటానని స్పష్టం చేశారు.

## కలిసికట్టుగా సాగుదాం

కాంగ్రెస్ నాయకుడు ఊకంటి ప్రభాకర్ రావు తన అనుచరులతో కలిసి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం ఎంతో కృషి చేసినా సింగరేణి ప్రాంతంలోని 13 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ఓటమి చెందడంపై లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లోని పది అసెంబ్లీ నియోజకవర్గాల్లో గులాబీ జెండా ఎగురవేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ నెల 10, 11 తేదీల్లో భద్రాచలం, కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గాల్లో తాను పర్యటిస్తున్నట్లు వెల్లడించారు.

## 6న గణేశ్ నిమజ్జనానికి అమిత్ షా



హైదరాబాద్: ఈ నెల 6న హైదరాబాద్‌లో జరిగే గణేశ్ నిమజ్జన కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హాజరు కానున్నారు. ఈ వేడుకల్లో పాల్గొనాలని కోరుతూ భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి (బీజీయూఎస్) నిర్వాహకులు పంపించిన ఆహ్వానంపై అమిత్ షా కార్యాలయం నుంచి బుధవారం సాయంత్రం సానుకూల స్పందన వచ్చింది. ఈ మేరకు కేంద్ర హోంమంత్రి షెడ్యూల్‌ను ఖరారు చేశారు. దీని ప్రకారం అమిత్ షా శనివారం ఢిల్లీ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1.10 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటారు. మధ్యాహ్నం 1:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఐటీసీ కాకతీయ హోటల్‌లో ఆయన బసచేస్తారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల మధ్యలో రాష్ట్ర బీజేపీ నేతలతో అమిత్‌షా ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ఆ తర్వాత 3 గంటల నుంచి 4 గంటల వరకు బీజీయూఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభిస్తారు. ఈ పర్యటనలో భాగంగానే.. ఐటీసీ కాకతీయ హోటల్ నుంచే ఎస్ఎస్‌బీ బెటాలియన్ హెడ్ క్వార్టర్స్‌కు అమిత్ షా వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు. ఆ తర్వాత సాయంత్రం 4:10 నుంచి 4:55 వరకు మొజంజాహీ మార్కెట్ వద్ద గణేశ్ నిమజ్జన వేడుకల్లో ఆయన పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 5:05 గంటలకు బేగంపేట విమానాశ్రయం నుంచి ఢిల్లీకి అమిత్ షా తిరుగు ప్రయాణమవుతారు.

# ప్రపంచంలో అత్యంత పెద్ద కుంభకోణం కాళేశ్వరం స్కాం

చర్యలు తీసుకోలేదన్నారు. ఈ అంశంతోపాటు ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ కేసు, గొర్రెల స్కాం కేసులను సీబీఐ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు లేఖ రాయడం లేదని ప్రశ్నించారు. నక్సలిజం ఫిలాసఫీ అని రేవంత్ రెడ్డి మాట్లాడితే కాంగ్రెస్ కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి దానికి అనుకూలంగా మాట్లాడటం విడ్డూరమన్నారు. నక్సలైట్లు కాల్చి చంపిన కాంగ్రెస్ నేతల కుటుంబ సభ్యులైన శ్రీధర్ బాబు, పర్ణికారెడ్డి నక్సలిజం ఫిలాసఫీని ఆమోదిస్తారా? అని ప్రశ్నించారు. నక్సలైట్ల విషయంలో కేంద్రం వెరీ క్లియర్ గా ఉందని, వచ్చే మార్చి నాటికి నక్సలిజాన్ని అంతమొందించి తీరుతామని ఉద్ఘాటించారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా పగ్గాలు చేపట్టాక తొలిసారి కరీంనగర్ కు విచ్చేసిన నూతన అధ్యక్షులు రామచంద్రావుకు బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి.ఈ సందర్భంగా కరీంనగర్ లోని కొండా సత్యలక్ష్మి గార్డెన్ లో ఏర్పాటు చేసిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పోలింగ్ బూత్ అధ్యక్ష,కార్యదర్శుల సమావేశంలో బండి సంజయ్ భావోద్వేకంగా మాట్లాడుతూబీజేపీ స్టేట్ చీఫ్ ఎన్. రామచంద్రరావు పార్టీకి చేసిన సేవలు,త్యాగాలు, ప్రజల కోసం చేసిన పోరాటాలు అనేకం. కష్టపడి పనిచేస్తే పదవులు దక్కుతాయనడానికి రామచంద్రరావు ఉదాహరణ. ఎంతో మంది కార్యకర్తలు అరెస్టైతే కోర్టుల్లో వాదించి వారిని విడిపించిన నాయకుడు రామచంద్రరావు. బీజేపీలో అద్భుతమైన లీగల్ టీం ఉంది. కాంగ్రెస్ కు సరైన లీగల్ టీం లేదు కాబట్టే అన్నింట్లోనూ ఫెయిలవుతున్నారు.రామచంద్రరావు అధ్యక్షుడు కావడం కార్యకర్తల్లో విశ్వాసం ఏర్పడింది. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా రామచంద్రరావు నాయకత్వంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం. రామచంద్రావు ఆధ్వర్యంలో గొల్లకొండ కోటపై కాషాయ జెండా ఎగరేయడం తథ్యం.బీఆర్ఎస్ పార్టీ పేరెత్తితే జనం అసహ్యించుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీతో కుమ్మక్కై వత్తాసు పలుకుతున్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సీట్లను గెలిపించి రామచంద్రరావుకు అప్పగిస్తా. పోటీ చేసే అభ్యర్థులను గెలిపించే బాధ్యత నాది.కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ సింబల్ పై పోటీ చేసే బీజేపీ అభ్యర్థులను గెలిపించండి. ఏ గ్రామంలోనైతే బీజేపీ అభ్యర్థిని ఎంపీటీసీగా గెలిపించుకుంటారో ఆ గ్రామానికి 5 లక్షల రూపాయలు ఇస్తా. ఏ మండలంలోనైతే బీజేపీ అభ్యర్థిని జడ్పీటీసీని గెలిపించుకుంటారో ఆ మండలానికి 10 లక్షలు ఇస్తా. దీంతోపాటు మొన్నటి దాకా సర్కార్ స్కూళ్లలో చదివే టెన్త్ క్లాస్ విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసినం.బీజేపీని గెలిపించిన వెంటనే 9వ తరగతి విద్యార్థులకు కూడా త్వరలోనే సైకిళ్లను ఇస్తా.వచ్చే ఏడాది విద్యా సంవత్సరం ఆరంభంలోనే 1 నుండి 6వ తరగతి చదివే విద్యార్థులందరికీ మోదీ కిట్స్ ఇస్తా. తెలంగాణలోని గ్రామ పంచాయతీల అభివృద్ధి పనులన్నీ కేంద్ర నిధులతోనే జరుగుతున్నాయి. 20 నెలల కాంగ్రెస్ పాలనలో ఒక్క పైసా ఇయ్యని ప్రభుత్వం ఈ దేశంలో తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుంది.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో సర్పంచులు చేసిన పనులకు కూడా బిల్లులు ఇవ్వకుండా మోసం చేసింది.కేంద్ర నిధుల కోసమే స్థానిక సంస్థలు నిర్వహించాలనుకుంటున్నారు. ఆ నిధులను దొబ్బి పోవడానికే సీఎం ఈ ఎన్నికలు నిర్వహించబోతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మోదీ నిధులిస్తున్నారు కాబట్టి ఆయన వారసులుగా పోటీ చేస్తున్న బీజేపీ కార్యకర్తలను గెలిపించాలని ప్రజలను కోరుతున్నా.ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చే లేదు.ఇండ్లు లేక జనం అల్లాడుతున్నరు. కేంద్ర నిధులు దారి మళ్లుతున్నాయి.6 గ్యారంటీలపై చర్చ లేదు. ఫీజు రీయంబర్స్ మెంట్ నిధులు లేక విద్యార్థులు అల్లాడుతున్నరు. ఆరోగ్యశ్రీ సేవలు బంద్ అయి రోగులు బాధ పడుతున్నరు.ఉద్యోగులు అనేక సమస్యలతో బాధపడుతున్నరు. వీటిపై అసలు అసెంబ్లీలో చర్చలే జరగడం లేదు. ప్రజా సమస్యలపై చర్చించకుండా ప్రజల దారి మళ్లించేందుకు అసెంబ్లీలో కాళేశ్వరం పేరుతో కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలాడుతున్నాయి.ప్రపంచంలో అత్యంత పెద్ద కుంభకోణం కాళేశ్వరం స్కాం. కేసీఆర్ సొంత బిడ్డ కేసీఆర్ కూడా కాళేశ్వరంలో అవినీతి జరిగిందని అన్నారు. కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణ జరపాలని మొట్టమొదట డిమాండ్ చేసింది నేనే. 20 నెలలుగా విచారణ చేయకుండా కేసును నీరుగార్చిన చరిత్ర కాంగ్రెస్ దే. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికతో సంబంధం లేకుండా ఎందుకు సీబీఐ విచారణ జరపాలని లేఖ రాయడం లేదు? కాళేశ్వరంలో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు, అధికారుల ఇండ్లపై దాడుల్లో వందల, వేల కోట్ల రూపాయల ఆస్తులు బయటపడ్డాయి. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై చర్యలేవి? యాక్షన్ టేకెన్ రిపోర్ట్(ఏటీఆర్) ఏది? సీబీఐకి ఇచ్చి చేతులు దులుపుకుని కోర్టులో సరైన వాదనలు విన్పించకుండా కేసును నీరుగార్చి కేసీఆర్ కుటుంబాన్ని కాపాడాలనే కుట్రలు చేస్తారా? కాళేశ్వరంపై వాదనలు విన్పించడంలో కాంగ్రెస్ ఘోరంగా విఫలైమంది. కాళేశ్వరం అవినీతి, అక్రమాలపై నేరుగా ఆధారాలు చూపుతూ సీబీఐ విచారణ కోసం లేఖ రాస్తే హైకోర్టులో కేసీఆర్ కు రిలీఫ్ వచ్చేదే కాదు. అట్లా రాయకుండా రెండేండ్లుగా ఎందుకు జాప్యం చేసి కేసును నీరుగార్చారు. ఏదేమైనా కాళేశ్వరం స్కాం బాధ్యులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందంపైనా జస్టిస్ మదన్ బి.లోకుర్ కమిషన్ నివేదిక ఇచ్చింది కదా? ఆ రిపోర్ట్ పై ఇప్పటిదాకా ఎందుకు చర్యలు తీసుకోలేదు? ఆ రిపోర్ట్ ను ఎందుకు దాచిపెట్టారు? బీఆర్ఎస్ నుండి ఎన్ని పైసలు తీసుకున్నరు? సీబీఐ జరపాలని లేఖ ఎందుకు రాయడం లేదు? కోర్టు ఎక్కడా ఈ స్కాంపై సీబీఐ విచారణ వద్దని చెప్పలేదు కదా?గొర్రెల స్కాంలో సూత్రధారులపై చర్యలేవి? వందల కోట్ల అవినీతి బయటపడ్డా ఇంకా ఎందుకు బాధ్యులపై చర్యలు తీసుకోవడం లేదు? వాళ్లను కాపాడుతున్నందుకు ఎన్ని వందల కోట్ల ముడుపులు ముట్టాయి? సీబీఐ విచారణ ఎందుకు జరిపి ప్రజాధనాన్ని దోచుకున్న దొంగలను ఎందుకు జైలుకు పంపడం లేదు? వాళ్ల ఆస్తులను ఎందుకు స్వాధీనం చేసుకోవడం లేదు?ఫార్ములా ఈ రేస్ స్కాం పేరుతో ప్రతిసారి ట్విట్టర్ టిల్లును విచారణకు పిలిచి డ్రామాలాడుతున్నారే తప్ప చర్యలేవి? తప్పు జరిగిందని,అవినీతి జరిగిందని మీరే అనేకసార్లు చెప్పారు కదా? ఆయనపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?ఈ స్కాంలో విదేశీ సంస్థ పాత్ర ఉంది కదా? మరి ఈ కేసును సీబీఐ విచారణ ఎందుకు ఇవ్వడం లేదు? ఫోన్ ట్యాపింగ్ కేసును డైలీ సీరియల్ లా రెండేండ్ల నుండి ఎందుకు డ్రామాలాడుతున్నట్లు? పెద్దాయన (కేసీఆర్) చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశామని రాధాకిషన్ రావు వాంగ్మూలమిచ్చారు కదా? తండ్రీ కొడుకు కలిసి వేల కుటుంబాల జీవితాలను నాశనం చేశారు కదా? మరి వాళ్లపై చర్యలేవి? ఈ కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థలు,విదేశీ సంస్థలు ఇమిడి ఉన్నాయి కదా? కేంద్ర పెద్దల, జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు మీరే చెప్పారు కదా?మరి ఈ కేసును సీబీఐకి ఎందుకు ఇవ్వడం లేదు? విదేశాల నుండి నువ్వు రాకపోతే ప్రభాకర్ రావు ఆస్తులు జప్తు చేస్తామని కోర్టులో వాదించిన ప్రభుత్వం ప్రభాకర్ రావు వచ్చాక ఎందుకు వదిలేసినట్లు? ఇన్ని స్కాంలు జరిగితే విచారణ చేయకుండా, కాళేశ్వరం అంశాన్ని దారి మళ్లించడానికి కాంగ్రెస్ లోని కొందరు నాయకులు బీఆర్ఎస్ తో కుమ్మక్కై కవిత అంశాన్ని తెరమీదకు తెచ్చి పార్టీ అంతర్గత అంశంపై చర్చ జరిగేలా చేస్తున్నారు... ప్రజలకు కావాల్సింది ఇవా? వాళ్ల సమస్యలు పరిష్కారంపై ద్రుష్టి పెట్టకుండా,బీఆర్ఎస్ స్కాంలపై విచారణ జరిపి దోషులను జైలుకు పంపకుండా కవిత పేరుతో డ్రామాలాడుతున్నారు.ఈ డ్రామాలతోనే స్థానిక సంస్థల్లో పోటీ చేసి గెలవాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ చూస్తున్నాయి.కాళేశ్వరం స్కాంపై సీబీఐ విచారణ చేసేందుకు సిద్ధమైందని తెలిసింది. వెంటనే ఆ స్కాంకు సంబంధించిన ఆధారాలు సీబీఐకి అందించాలి. అట్లాకాకుండా బీఆర్ఎస్ ను కాపాడేందుకు కావాలనే కోర్టులో బలహీన వాదనలు చేయడం సరికాదు.. అందుకే కాంగ్రెస్,బీఆర్ఎస్ డ్రామాలపై రామచంద్రరావు ఆధ్వర్యంలో గల్లీగల్లీలో ఉద్యమించేందుకు సిద్ధంగా ఉన్నాం. వరదల్లో కామారెడ్డి కొట్టుకుపోయింది. అట్లాగే కాంగ్రెస్ చేసిన కామారెడ్డి డిక్లరేషన్ కూడా ఆ వరదల్లోనే కొట్టుకుపోయింది.ఎందుకంటే కామారెడ్డి డిక్లరేషన్ లో 10 శాతం ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తామనే ప్రస్తావనే లేదు. 42 శాతం రిజర్వేషన్లను పూర్తిగా బీసీ రిజర్వేషన్లు ఇస్తామని కామారెడ్డి డిక్లరేషన్ లో చెప్పారు. కానీ అసెంబ్లీలో మాత్రం 10 శాతం ముస్లింలకు రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు చేసి గవర్నర్ కు పంపింది.ప్రజలకు మీ సంగతి అర్ధమైంది.మీకు దమ్ముంటే లోకల్ బాడీ ఎన్నికలు జరపండి. ప్రజలు మీ సంగతి చూసేందుకు సిద్ధంగా ఉన్నారు.ఎన్నికలు తప్పించుకోవడానికే బిల్లుల పేరుతో జాప్యం చేస్తున్నారు. 10 సంవత్సరాలు బీఆర్ఎస్ చేసిన అవినీతి స్కాంలన్నింట్లోనూ బాధ్యులుపై ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడానికి ప్రధాన కారణం కేసీఆర్ తో కాంగ్రెస్ పెద్దలు లాలూచీ పడటమే.అందుకే విచారణల పేరుతో జాప్యం చేస్తున్నారు. దొంగలు దొరకకుండా ఆధారాలు మాయం చేసే అవకాశం ఇస్తున్నారు. కోర్టుల్లో సరైన ఆధారాలు సమర్పించకుండా, గట్టిగా వాదనలు చేయకుండా కేసును వీక్ చేస్తూ దోషులను కాపాడుతున్నారు. అందుకు ప్రతిఫలంగా కాంగ్రెస్ 6 గ్యారంటీలు, 420 హామీలపై ప్రజల్లో చర్చ జరగకుండా కాంగ్రెస్ కు సహకరిస్తూ బీఆర్ఎస్ రోజుకో డ్రామాలాడుతోంది.ఇంకెన్నాళ్లీ లాలూచీ డ్రామాలు?ప్రజలు అన్నీ గమనిస్తున్నారు.నక్సలిజం ఓ ఫిలాసఫీ (సిద్దాంతం) అని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతుంటే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి అనుకూలంగా మాట్లాడుతుంటే ఏమనాలి?తుపాకీ పట్టి అమాయకులను,ఆదివాసీ బిడ్డలను చంపడం సిద్ధాంతమా?అడ్డొచ్చిన పోలీసులను మందు పాతరలు పెట్టి చంపడమే నక్సలిజం సిద్ధాంతమా? నుదిటిపై తుపాకీ పెట్టి కాలుస్తుంటే వాళ్లతో చర్చలు జరపాలా? కాంగ్రెస్ నేతలను కాల్చి చంపిన చిట్టెం నర్సిరెడ్డి మనవరాలు పర్ణికారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నారు.అట్లాగే శ్రీపాదరావును కాల్చి చంపారు.ఆయన కొడుకు శ్రీధర్ బాబు నక్సలైట్ల ఫిలాసఫీకి మద్దతిస్తారా? రాజ్యాంగ బద్దంగా ఎన్నికైన ప్రభుత్వాలను తుపాకీ గొట్టంతో కూలుస్తామంటే ఊరుకుందామా? జాతీయ జెండాలను తగలబెట్టి నల్లా జెండాలను ఎగరేసే నక్సలైట్ల ఫిలాసఫీకి మద్దతిస్తారా? ప్రభుత్వంలో నక్సలైట్ల తుపాకీ గొట్టానికి స్థానం లేదు. అందుకే వచ్చే మార్చి నాటికి నక్సలిజాన్ని నిర్మూలించి తీరుతాం. అభివృద్ధి,సంక్షేమ ఫలాలను ఆదివాసీ గూడెంలకు,తండాలకు,మారుమూల పల్లెలకు అందిస్తాం.ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీచర్, గ్రాడ్యుయేట్ అభ్యర్థులు మల్క కొమరయ్య,అంజిరెడ్డిలను గెలిపించేందుకు మేమంతా కష్టపడ్డాం. బీజేపీ కార్యకర్తల కమిట్ మెంట్, మొండి పట్టుదల, కసితోనే ఈ గెలుపు సాధ్యమైంది.రామచంద్రరావు ఈ బాధ్యత అప్పగించినా కష్టపడి పనిచేసేందుకు సిద్ధం.మీ నాయకత్వంలో పనిచేస్తూ తెలంగాణలో కాషాయ జెండా ఎగరేసేలా చేద్దాం.నక్సలైట్ల విషయంలో మా లైన్లు వెరీ క్లియర్.వచ్చే మార్చి నాటికి నక్సలిజాన్ని నిర్మూలించి తీరుతాం. అభివృద్ధి,సంక్షేమ ఫలాలను ఆదివాసీ గూడెంలకు,తండాలకు,మారుమూల పల్లెలకు అందిస్తాం.ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీచర్, గ్రాడ్యుయేట్ అభ్యర్థులు మల్క కొమరయ్య,అంజిరెడ్డిలను గెలిపించేందుకు మేమంతా కష్టపడ్డాం. బీజేపీ కార్యకర్తల కమిట్ మెంట్, మొండి పట్టుదల,కసితోనే ఈ గెలుపు సాధ్యమైంది.రామచంద్రరావు ఈ బాధ్యత అప్పగించినా కష్టపడి పనిచేసేందుకు సిద్ధం.మీ నాయకత్వంలో పనిచేస్తూ తెలంగాణలో కాషాయ జెండా ఎగరేసేలా చేద్దాం.కార్యకర్తలారా మీ అందరినీ గెలిపించుకునే బాధ్యత నాది. అట్లాగే గెలిసే అభ్యర్థులకే టిక్కెట్లు ఇస్తాం. సర్వే చేస్తున్నాం. ఇందులో వర్గాలకు తావు లేదు. అట్లాగే కష్టపడి పనిచేసే కార్యకర్తలు గెలిచే అవకాశం లేకపోతే పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులిచ్చి న్యాయం చేస్తాం అన్నారు



# శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథుడికి ఘనమైన పూజలు
## పెద్ద ఎత్తున పాల్గొన్న కాలనీవాసులు

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 3: ( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని 129 వ డివిజన్ సంజీవ్ గాంధీ నగర్ లో . శ్రీ సిద్ధి వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద ఎంతో భక్తిశ్రద్ధలతో నిత్యం పూజలు అందుకుంటున్న గణేష్ ని ప్రతిరోజు పూజలు అర్చనలు లక్ష్మీ కుంకుమార్చనలు గణపతి హెూమాలు వైభవంగాసుబ్రహ్మణ్యస్వామి అభిషేకం,, ఆంజనేయ స్వామి పూజ జరుపుకున్నారు ఆదివారం ఘనంగా అన్నప్రసాదం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానికులు అధిక సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు మందాటి నవీన్ కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఆదిత్య, సంతోష్ రెడ్డి, రణధీర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, నారాయణరెడ్డి, రమేష్, సునీల్, వినయ్ వర్ధన్,తదితరులు పాల్గొని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకున్నారు. ఈ కార్యక్రమంలో సూరారం సిఐ సురేష్ కృష్ణ, సిపిఐ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలకని లక్ష్మణ్ , స్థానిక కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్తి వాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని చూసి స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను తరచూ నిర్వహిస్తామని అసోసియేషన్ సభ్యులు తెలిపారు.



ఉప్పల్ డివిజన్ లో పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరుల దృశ్యం. - ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)

# తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ మండపాలలో ప్రత్యేక పూజలు



హైదరాబాద్, సెప్టెంబర్ 3(వాయిస్ టుడే): నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని తెలంగాణ ప్రదేశ్ లో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలో మండపాలలో ఏర్పాటు చేసిన గణపతుల వద్ద పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ నిమజ్జనం కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ సేవాదల్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# గాజులరామారంలోని వినాయకుడి నిమర్జన కార్యక్రమంలో పాల్గొన్న కెకెయం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 3(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో లికెకెయం ట్రస్ట్ చైర్మన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ లి నిన్న జరిగిన గణనాథుడి నిమర్జనం కార్యక్రమంలో ముఖ్యతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.. అనంతరం కూన శ్రీనివాస్ గౌడ్ ఉట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూన అంతయ్య గౌడ్, ఇంద్రసేనారెడ్డి, ఆర్ బాలరాజ్, ఇంద్రసేన గుప్తా, మోహన్ రెడ్డి, పెంటా రెడ్డి, ఆర్ యాదగిరి, యాం సాగర్, కూన రాఘవేందర్ గౌడ్, వెంకటేష్, విద్యాసాగర్, బాబు పటేల్, దాసరి నరసింహ, యశ్వంత్ రెడ్డి, సుజిత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నరేష్ గౌడ్ మరియు గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# శ్రీ వినాయక యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 3(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని సూరారం కాలనీ శ్రీ వినాయక యువజన సంఘం భవాని నగర్ లో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా సూరారం కాలనీ భవాని నగర్ లో శ్రీ వినాయక యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించు గణపతి నవరాత్రి ఉత్సవాల కొరకు 25 అడుగుల మట్టి క్షీరసాగరణ మదన రూపంలో గణనాథుడు కొలువై ఉన్నాడు గణనాథుని ప్రతిమను భవాని నగర్ లోని మండపం వద్దనే తయారు చేయడం అక్కడే నిమజ్జనం చేయడం విశేషం.అలాగే 8 వరోజు ప్రత్యేక పూజలు చేసి 2000 మందికి అన్నదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు శ్రీ వినాయక యువజన సంఘం అధ్యక్షులు శీలం వీరేందర్ కుమార్, జనరల్ సెక్రెటరీ గుమ్మడి శ్యామ్ రావు, ట్రెజరర్ వేణుగోపాల్, వైస్ ప్రెసిడెంట్ నరోత్తం రెడ్డి, కమిటీ సభ్యులు శీలం శ్రీకాంత్, గుమ్మడి సురేందర్, అరవింద్, శ్యాంసుందర్ రెడ్డి, పాశం వెంకటేష్, రమేష్, మహేష్ యాదవ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.




# ఖైరతాబాద్ మహా గణపతిని దర్శించుకున్నగోషామహల్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ఆర్ వి మహేందర్ కుమార్

హైదరాబాద్బీ సెప్టెంబర్ 3(వాయిస్ టుడే) హైదరాబాద్ మహానగరం అతి పెద్ద ఖైరతాబాద్ మహా గణపతి ని దర్శించుకున్న గోషామహల్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ఆర్ వి మహేందర్ కుమార్ పార్టీ నాయకులు శ్యామ్, నవీన్, వర్మ, సతీష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన మండపాలలో పాల్గొన్న కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్

కూకట్ పల్లిబీ సెప్టెంబర్ 3(వాయిస్ టుడే): టిపిసిసి ఉపాధ్యక్షుడు జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జ్ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ గణేష్ మండప నిర్వహకుల ఆహ్వానం మేరకు బుధవారం నియోజకవర్గ పరిధిలోని కెపిహెచ్బి కాలనీ ,అల్లాపూర్, బాలానగర్ కూకట్ పల్లి , తదితర నిర్వహకులు ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో వినాయక మండపాలను సందర్శించారు . ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. భక్తులకు శు భాకాంక్షలు నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు.పార్వతీ తనయుడు ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పలు వినాయక మండపాలను దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి కార్పొరేటర్ రావుల శేషగిరి

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 3( వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి కుతుబుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలో భవాని నగర్, వల్లభాయ్ పటేల్ నగర్, సంజయ్ గాంధీ నగర్, కైలాస హిల్స్ మరియు కట్టమైసమ్మ బస్తి పరిధిలో పలు వినాయక మండపాలను దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న లిబిజెపి నాయకులు గాజుల రామారావు కార్పొరేటర్ రావుల శేషగిరి లి తదితర నాయకులు

# జిల్లా రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ తేదీలను ప్రకటించిన తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 3 (వాయిస్ టుడే) తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ 2025 జిల్లా రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ తేదీలను అధికారికంగా ప్రకటించింది. ఈ ఛాంపియన్‌షిప్ రాష్ట్రంలోని పది జిల్లాలలో సెప్టెంబర్ నెలలో జరుగనుంది.



**జిల్లా వారీగా షెడ్యూల్ వివరాలు**

ఆదిలాబాద్ జిల్లా – సెప్టెంబర్ 7
ఖమ్మం జిల్లా – సెప్టెంబర్ 7 & 8
హైదరాబాద్ జిల్లా – సెప్టెంబర్ 12 నుండి 14 వరకు
రంగారెడ్డి జిల్లా – సెప్టెంబర్ 12 నుండి 14 వరకు
కరీంనగర్ జిల్లా – సెప్టెంబర్ 13 %డ 14
%నిజామాబాద్ జిల్లా – సెప్టెంబర్ 13 %డ 14
%వరంగల్ జిల్లా – సెప్టెంబర్ 13 %డ 14

**మహబూబ్‌నగర్ జిల్లా – సెప్టెంబర్ 19 నుండి 21 వరకు**

మెదక్ జిల్లా – సెప్టెంబర్ 20 & 21
నల్గొండ జిల్లా – సెప్టెంబర్ 20 %డ% 21 తేదీలలో నిర్వహించబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎం.వి. రామకృష్ణ మాట్లాడుతూ.. "జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ 2025కి ఎంపిక జరుగుతుందని. అన్ని జిల్లాల నుంచి అత్యుత్తమ ప్రతిభావంతులకు రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం కల్పిస్తాం" అని తెలిపారు.

అలాగే అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. రాజ్ గోపాల్, జనరల్ సెక్రటరీ ఎం.వి. రామకృష్ణ, ఆర్గనైజింగ్ చైర్మన్ టంగుటూరి నాగరాజు మాట్లాడుతూ.. "రాష్ట్రవ్యాప్తంగా స్కేటింగ్ ప్రతిభను పెంపొందించడానికి క్రీడాకారులకు అన్ని విధాలా వసతులు కల్పించడానికి అసోసియేషన్ కృషి చేస్తోంది" అని తెలిపారు. ఈ ఈవెంట్‌లకు సంబంధించిన సమాచారం ఇప్పటికే అధికారిక లేఖలు, సర్క్యులర్‌లు, ఇమెయిల్ కమ్యూనికేషన్‌లు మరియు అసోసియేషన్ వెబ్‌సైట్ www.telanganaskate.com ద్వారా, అలాగే సోషల్ మీడియాలోనూ అందుబాటులో ఉంచినట్లు వారు వెల్లడించారు.



# గణపతి నవరాత్రుల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్, మాజీ కార్పొరేటర్

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 3(వాయిస్ టుడే): గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కోరారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప జెఎస్ఆర్ యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నిర్వహించిన పూజ కార్యక్రమాల్లో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్,మాజీ కార్పొరేటర్ పెద్దిరెడ్డి సుజాత, యువ నాయకులు ఆనంద్ రెడ్డి ప్రత్యేక పూజలతో పాటుగా అన్నప్రాసాద వితరణ చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో జెఎస్ఆర్ యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రవీణ్, ఉమాశంకర్,సందీప్, శ్రీకాంత్, తేజ రాజు, నాయకులు కుమార్ రెడ్డి , శివ, కాలనీ వాసులు, స్థానిక నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.


# గణనాథులని దర్శించుకున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 3(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ లోని పలు అసోసియేషన్ సభ్యులు వారు ఏర్పాటు చేసిన గణనాథుని దర్శించుకున్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని వేడుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ విష్ణు వర్ధన్ రెడ్డి, 125 డివిజన్ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు పోలీస్ గోవింద్ రెడ్డి, ధర్మా రెడ్డి, జిన్నారం వెంకటేష్, భాస్కర్ రెడ్డి, ఆకుల బాబు, నిజాంపేట్ మాజీ కోఆప్షన్ సభ్యులు అభిషేక్ రెడ్డి, వార్డు ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి మరియు స్థానిక నాయకులు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాపిరెడ్డి నగర్ లంబోదరుడికి మండపాల్లో ప్రత్యేక పూజలు

## ముఖ్య అతిథిగా పాల్గొన్న పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 3(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నంబర్ 6%దీ% బ్లాక్,14%దీ% బ్లాక్,15 మరియు 16 మధ్యన సెంటర్ రోడ్డులో,17%దీ% బ్లాక్,17%జ% బ్లాక్,18%దీ% బ్లాక్,20 సెంటర్ రోడ్డు మరియు ఆస్బెస్టాస్ కాలనీ వద్ద స్థానికులు ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలలో పాపిరెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి తో కలిసి ప్రత్యేకపూజల్లో పాల్గొన్న శేరిలింగంపల్లిశాసన సభ్యులు పిఏసి చైర్మన్ అరెకేపూడిగాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు అరెకేపూడి గాంధీని, శ్రీధర్ రెడ్డినీ మరియు ఇతర నాయకులను సదరు మహా గణపతి మండప పెద్దలు శాలువాలతో సన్మానించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అరెకేపూడి గాంధీ మరియు శ్రీధర్ రెడ్డి ఆ మహా గణపతి స్వామివారిని ప్రజలు అందరు ఆయురారోగ్యాలతో ఉండేలా చూడాలని కోరుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, చంద్రకాంతరావు, ఇబ్రహీం, ఎల్లంనాయుడు, చితుమర్తి రాజు, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి,దొడ్ల రాంరెడ్డి,మాయ రాజయ్య,బాలు యాదవ్,నరేష్,రమేష్ యాదవ్ ,చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, సుధాకర్,ఎడ్ల సంపత్ రెడ్డి,ఈరెడ్డి దేవేందర్ రెడ్డి,మాయ బాలనర్సయ్య,వెంకట్ రెడ్డి,శ్యాంసుందర్ రెడ్డి,వావిళ్ళ బుగ్గయ్య,డాకురి అక్కిరెడ్డి,చర్ల సత్యనారాయణ రెడ్డి,కిరణ్,మల్లేశ్ యాదవ్,శరత్ రెడ్డి, సాయి,సంతోష్ గుప్త,రాజనర్సింహ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,బి వి కే శ్రీకాంత్, నరేష్,సంతోష్,కూర జగదీశ్వర్,వెంకట్ రెడ్డి, రంగారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,మహిపాల్ రెడ్డి,రవి,దామోదర్ రెడ్డి, కిశోర్,విక్రమ్,జగన్ మోహన్ రెడ్డి,కృష్ణారెడ్డి, శ్రీనివాస్,% జ% పద్మ,లక్ష్మమ్మ యాదవ్,శోభకృష్ణా రెడ్డి, పద్మ,భూ లక్ష్మీ,ప్రభావతి నాయకులు మరియు వినాయక మండపం నిర్వాహకులు పాల్గొన్నారు.



## గత 40 సంవత్సరాలుగా తిలక్ నగర్ శ్రీ శివ శంకర యూత్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న గణపతి ఉత్సవాలు

హైదరాబాద్ : సెప్టెంబర్ 03బీ( వాయిస్ టూ డే) నల్లకుంట తిలక్ నగర్ లోని శ్రీ శివ శంకర యూత్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి గత 40 సంవత్సరాలుగా వినాయక ఉత్సవాల్లో భాగంగా విశేష పూజలు అందుకుంటున్న తిలక్ నగర్ బడా గణేష్ నీ భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తున్నారు.ఇందులో భాగంగా గణనాథునికి ప్రతిరోజు గణపతి హోమం మహా నైవేద్యం, దాతల సాయంతో నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు సామూహిక కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొంటే తమ కోరిన కోరికలు నెరవేరుతాయని మహిళలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు.. దివాకర్ రావు,పంపరి నర్సింగ్ రావు, శ్రీనివాస్ రెడ్డి, పంపరి శరత్ కుమార్, అర్జున్, శ్రీనివాస్ రెడ్డి, దిలీప్ జైన్, సుధీర్, తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసి భూమి పూజ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఆయిలయ్య భూమి పూజ చేసి పనులు ప్రారంభం చేశారు. వీరారెడ్డిపల్లి గ్రామంలో 25 ఇందిరమ్మ ఇళ్ల ఇవ్వగా 15 మంది లబ్ధిదారుల ఇళ్లకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఆయిలయ్య స్వయంగా ముగ్గుపోసి కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు.ఇచ్చిన ఇళ్లను త్వరితగతిన నిర్మాణం చేసుకోవాలని,మిగత అర్హులైన వారికి రెండవ విడత లో ఇల్లు ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. ఆర్థిక సమస్య ఉంటే మహిళా సంఘాలలో లక్ష రూపాయల వరకు సహాయం అందిస్తారని దానితో పాటు వికలాంగులకు,బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో 50 బస్తాల సిమెంట్ కూడా సహాయం చేస్తామని తెలిపారు.అదేవిధంగా గ్రామంలో ఎవరు మొదటగా ఇల్లు నిర్మాణం చేస్తారో వారి గృహప్రవేశానికి వచ్చి పట్టుబట్టలతో పాటు యాట పొట్టేలును అందజేస్తానని బీర్ల ఐలయ్య తెలిపారు.



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– హైదరాబాద్ బోడుప్పల్లో ఆలేరు కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు ఈసారపు యాదగిరి గౌడ్ (గిరి) ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుని నిమజ్జనంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం.

## ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు



సికింద్రాబాద్/మేడిపల్లి, సెప్టెంబర్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి): బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చెంగిచెర్ల చిన్నక్రాంతి కాలనీలో గణపతి బప్పా మోరియా నామస్మరణతో మారుమోగుతుంది.రంగురంగుల విద్యుత్ కాంతులతో చిన్నక్రాంతి కాలనీ కమిటీ అందంగా అలంకరించిన మండపంలో కొలువుదీరిన గణనాథుడు, విశేష పూజలందుకుంటున్నారు. వినాయకుడిని దర్శించుకునేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివస్తున్నారు. నవరాత్రి వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తుండటంతో మండపం ఆధ్యాత్మిక శోభతో అలరారుతుంది.7వ రోజు పి ఆర్ డ్యాన్స్ అకాడమీ,సుధీర్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు డాన్స్ మాస్టర్ రమేష్ శిష్య బృందం నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.మండపం వద్ద చిన్నారి పొదిల హస్మిత శ్రీ చేసిన కూచిపూడి నృత్యం అందరినీ అలరించింది. వినాయక నవరాత్రులు అంటే పూజలు, భజనలు, కోలాటాలు కాకుండా చిన్నారుల నృత్యాలు వారి ప్రతిభను వెలికి తీయడం. విజ్ఞాన ప్రదర్శనలు, ఆటలు, కళలు వంటి వివిధ రంగాలలో చిన్నారులను ప్రోత్సహించడం ద్వారా వారి ప్రతిభను గుర్తించవచ్చు అని చిన్నక్రాంతి కాలనీ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా తెలిపారు.



## లడ్డు ఆక్షన్ దకించుకున్నా కావాడిగుడలో గోల్డ్ స్టార్ అసోసియేషన్ వాసులు చందన శ్రీనివాస్

33వ.గణేష్ లడ్డు వేలం పాట లో గెలిచినా చందన శ్రీనివాస్ రొండో సారి లడ్డు దా కించుకున్నారు"వినాయక ఆగమనం" కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గోల్డ్ స్టార్ ఫ్రెండ్స్ హాజరై, భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరుడిని స్వాగతించారు.వినాయక చవితి వేడుకల సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజలలో ఉత్సాహాన్ని రేకెత్తించింది. ప్రత్యేక పూజలతో మొదలైన కార్యక్రమంలో గోల్డ్ స్టార్ ఫ్రెండ్స్ వినాయకుడికి పూజ చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా "వినాయకుని అనుగ్రహంతో ప్రతి ఇంట్లో సంతోషం, శాంతి, ఐక్యత కలగాలి. యువత సమాజ నిర్మాణంలో భాగస్వాములై ఉండాలని" ఆకాంక్షించారు. అదే విధంగా ఆ దేవ దేవుడి దయ వల్ల ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అంతేగాక, వినాయకుడి విగ్రహ ప్రతిష్ఠకు చేసిన ఏర్పాట్లు, కళాత్మకంగా అలంకరించిన మండపం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.గోల్డ్ స్టార్ ఫ్రెండ్స్ అసోసియేషన్ కమిటీ వాసులు తెలిపారు.

## పూజలందుకుంటున్న గణనాధులు

నాచారం ఆగస్టు03(వాయిస్ టుడే):వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా తార్నాక డివిజన్ పరిధిలో కొలువైన గణనాధులు భక్తుల నుంచి పూజలందుకుంటున్నాయి. ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలతో సందడి నెలకొంది. తార్నాక చింతల్లో యంగ్ స్టార్ యూత్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకున్ని బుధవారం తార్నాక కేపాల్ బోన్ సెట్టింగ్ నిపుణులు దిలీప్ రెడ్డి, రఘురామరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కేపాల్ బోన్ సెట్టింగ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టి. లక్ష్మణ్, ఎం. చిన్న, లక్ష్మీనారాయణ, హరిబాబు, మనోహర్, శాంతికుమార్, నవీన్, యాగ్నేష్, ప్రసన్న తదితరులున్నారు. తార్నాక చింతల్లో గణనాధుని పూజలో పాల్గొన్న కేపాల్ బోన్ సెట్టింగ్ దిలీప్ రెడ్డి తదితరులు.



## చింతల్లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దిలీప్ రెడ్డి

–తార్నాక లేబర్ అడ్డా వద్ద బిజేపి జిల్లా కార్యదర్శి వీరన్న, ఆటో యూనియన్ నాయకులు, అడ్డా కూలీల నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ మేయర్ బండ కార్తీకచంద్రారెడ్డి ముఖ్యతిథిగా పాల్గొని ప్రారంభించారు. తార్నాకలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి.



## ఘనంగా పూజలందుకుంటున్న రత్నానగర్ గణపతి

హైదరాబాద్, సెప్టెంబర్ 03: నల్లకుంట డివిజన్ రత్ననగర్ లో వోల్ఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం అందరినీ విశేషంగా ఆకట్టుకుంటుంది. గణపతిని 80 గ్రాముల వెండితో అందంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నేత రాజేష్ లాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండప నిర్వహకులు ఆయనను శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో ముఖేష్, గణేష్, ప్రకాష్, విజయ్, సాయి గణేష్, సాయి కిరణ్, మహేష్, ఉపేందర్, మనీష్, శివ, పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్రాయి మూడవ వార్షికోత్సవం



నాచారం ఆగస్టు03(వాయిస్ టుడే): తార్నాక డివిజన్ లాలాపేటలో బొడ్రాయి పునః ప్రతిష్టాపన చేసి మూడేళ్లు పూర్తైన నేపద్యంలో బుధవారం బొడ్రాయి మూడవ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయమే లాలాపేట ప్రజలు పాల్గొని బొడ్రాయికి జలాభిషేకం, పాలాభిషేకం చేసి మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం బొడ్రాయిని అమ్మవారి రూపంలో అందంగా అలంకరించారు. ప్రత్యేక పూజలు చేశారు. లాలాపేట పుర ప్రముఖులందరూ క్షేమంగా ఉండాలనీ ఈ సందర్భంగా లాలాపేట బొడ్రాయి ఉత్సవ సమితి కమిటీ నాయకులు ఆకాంక్షించారు.



## శ్రీ విజయ గణపతి టెంపుల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 8రోజు నవరాత్రి ఉత్సవాలు

ఆర్య నగర్ ఆగస్టు03(వాయిస్ టుడే):ఓం శ్రీ విజయ గణపతి టెంపుల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆర్య నగర్ లో గణేష్ టెంపుల్ వద్ద 8వ రోజు గణనాధునికి ఘనంగా అన్నప్రసాదంలో పాల్గొన్నారు, వైదేహి డాల్ఫిన్ స్కూల్ ప్రిన్సిపల్ భారతి, టీచర్ మేరి, బిజెపి సీనియర్ లీడర్ గణేష్ ముదిరాజ్, నవీన్ , బిఆర్ఎస్ సీనియర్ లీడర్ దేవయ్య, విజయ గణపతి టెంపుల్ అసోసియేషన్ సభ్యులు లింగమ్మ, పద్మావతి నరహరి , జగదీష్, ఉపేందర్, హరికృష్ణ,రమేష్, దేవేందర్, రఘు, చందు, పాల్గొన్నారు.



## హర్యానా ముఖ్యమంత్రికి అలై బలై కి ఆహ్వానం

### కేంద్ర మంత్రులను ఆహ్వానించిన బండారు దత్తాత్రేయ...

### అలై బలై లో పాల్గొనాలని వినతి....



సికింద్రాబాద్, సెప్టెంబర్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి): విజయదశమి సందర్భంగా ప్రేమ ఆప్యాయత, అనురాగాల కు ప్రతిబింబంగా ప్రతి ఏటా కొనసాగే "అలై బలై" కార్యక్రమం ఈ సంవత్సరం అక్టోబర్ 3న జరుగుతుందని, ఈ కార్యక్రమంలో పాల్గొనాలని హర్యానా ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ నీ, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ లను మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ "అలై బలై" కార్యక్రమం గురించి విశదీకరించారు. ప్రతి సంవత్సరం మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆధ్వర్యంలో తెలంగాణలోని హైదరాబాదులో అలై బలై కొనసాగడం ఆనవాయితీగా జరుగుతున్న కార్యక్రమం.

# పాలమూరు జిల్లా అభివృద్ధి కృషి చేస్తా: సీఎం రేవంత్




మహబూబ్ నగర్ జిల్లా వాయిస్ టుడే సెప్టెంబర్ 3: దేవరకద్ర నియోజకవర్గం : మూసాపేట్ మండలం వేముల గ్రామ సమీపంలో ఎస్ జి డి ఫార్మా రెండో యూనిట్ ప్రారంభోత్సవంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , జిల్లా మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి,దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి నిర్వహించిన సభలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ. దేవరకద్ర నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, కురుమూర్తి దేవస్థానం వద్ద ఘాట్ రోడ్ తో కూడిన ఎలివేటెడ్ కారిడార్, దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజ్, చిన్నచింతకుంట మండలంలో జూనియర్ కాలేజ్, దేవరకద్ర పట్టణంలో వంద పడకల ఆసుపత్రి, కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి తో పాటు దేవరకద్ర నియోజకవర్గం అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించినందుకు గాను ముఖ్యమంత్రి కి దేవరకద్ర నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో డిగ్రీ కళాశాల, నియోజకవర్గంలో ఎన్ హెచ్ -44 విస్తరించి ఉన్నందున ఇక్కడ యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు డ్రై పోర్ట్, ఇండస్ట్రియల్ కారిడార్, డిఫెన్స్ కారిడార్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, నూతనంగా ఏర్పడ్డ దేవరకద్ర మున్సిపాలిటీకి 30 కోట్ల నిధులు మంజూరు చేయాలని, డిగ్రీ మరియు జూనియర్ కాలేజీలకు నూతన భవనాలను మంజూరు చేయాలని, జానంపేట వద్ద ట్రామా కేర్ సెంటర్ ను మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతిపాదనల పట్ల సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఒకప్పుడు పాలమూరు వలసల జిల్లాగా ఉండేదని, ఎక్కడ తట్ట పని, పార పని ఉన్నా పాలమూరు జిల్లా వారే ఉండేవారని, అందుకు ప్రధాన కారణం మనం చదువులో వెనకబడి ఉండటమే అని పేర్కొన్నారు. స్వరాష్ట్రం వస్తే.. అభివృద్ధి జరుగుతుందని భావించామని.కానీ తెలంగాణ వచ్చాక కూడా అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు చదువుకుంటేనే తలరాత మారుతుందని, మీరు చదువుకోవాలంటే కావలసిన వసతుల కల్పన బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. గ్రీన్ ఛానల్ ద్వారా జిల్లా ప్రాజెక్టులకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. కుర్చీలో కూర్చున్న ప్రతి నాయకుడు.. ఆయనను నమ్ముకున్న ప్రజలకు మొదటి ముద్దను పెట్టాలని అనుకుంటారని, తనకు ఏ అవకాశం వచ్చినా.. మొదటి పాలమూరు జిల్లా ప్రజలకు పెడతా అని తేపియజేశారు.

ఒకప్పుడు రాష్ట్రంలో ఏ పార్టీ ఉండకూడదని చూసిన వారు.. ఇపుడు వాళ్లకు వాళ్లే కడుపులో కత్తులు పెట్టుకుని.. కౌగిలించుకుంటున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. తాను హరీష్ రావు, సంతోష్ రావు వెనకాల ఉన్నానని ఒకరు, కవిత వెంట ఉన్నానని మరొకరు అంటున్నారని.. ఎవరి వెనకాల తాను ఎందుకు ఉంటా.. అని ప్రశ్నించారు. తాను ప్రజల అభివృద్ధి కోసం ముందు ఉంటానని సభ ముఖంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎంపీ, డాక్టర్ మల్లు రవి, మహబూబ్నగర్ ఎమ్మెల్యే, యన్నెం శ్రీనివాసరెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి, షాద్నగర్ ఎమ్మెల్యే, వీర్లపల్లి శంకర్, ఫార్మా కంపెనీ యజమానులు మరియు పార్టీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కోదాడ పట్టణంలో ఉన్న అపరిస్కృత సమస్యను పరిష్కరించాలి

కోదాడ అర్బన్ సెప్టెంబర్ 3. (వాయిస్ టుడే ప్రతినిధి) : కోదాడ పట్టణంలో అనేక ప్రాంతాల్లో డ్రైనేజీ మురుగునీరు అంతర్గత రోడ్ల సమస్యల తో పట్టణ ప్రజల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ నగర్ లో సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ ఇటీవల కురిసిన తుఫాను వల్ల పట్టణంలోని వివిధ కాలనీలో అంతర్గత రోడ్లు దెబ్బతిని మురుగు నీటితో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వారన్నారు. ప్రభుత్వం మున్సిపాలిటీ అధికారులు కనీసం పట్టించుకోవట్లేదు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మురుగునీరు నిలవటంతో దోమలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు. మున్సిపాలిటీ అధికారులు తక్షణమే స్పందించి డ్రైనేజీని పునర్వ్యవస్థీకరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ యొక్క సర్వే కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సిపిఎం పట్టణ కార్యదర్శి మిట్టగనుపుల ముత్యాలు, టౌన్ కమిటీ సభ్యులు దాసరి శ్రీను, నక్క గోపి, నారద సు శ్రీనివాస్, దాసరి రమణ ,లక్ష్మీ ,నరసమ్మ, పద్మ ,కోటమ్మ ,మధు ,నరసరావు ,జోసెఫ్ ,నవీన్ ,తదితరులు పాల్గొన్నారు.



## పైలాన్‌లో ఘనంగా అన్నదానం కార్యక్రమం

నాగార్జునసాగర్ సెప్టెంబర్ 3 వాయిస్ టుడే ప్రతినిధి: వినాయకచవితి నవరాత్రుల సందర్భంగా బుధవారము పైలాన్ కాలనీలోని కొత్త బ్రిడ్జి వద్ద నెలకొల్పబడిన గణేశుడి మండపం వద్ద గణేష్ యూత్ కొత్త బ్రిడ్జి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గణేష్ ఉత్సవకమిటి సభ్యులు పలువురు మాట్లాడుతూ.. అన్ని దానల కన్నా అన్నదానం గొప్పదని,ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భక్తులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాతరావు,వాల్య , హరి నాయక్, నాయక్,పుల్యా, శంకరయ్య, శ్రీను,అరుణ్ కుమార్, ఈశ్వర్, వినోద్, అశోక్, ప్రదీప్, జీవన్, సంతోష్, వెంకటేష్,పందు మరియు కొత్త బ్రిడ్జి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి ఏరియా జిఎంగా ఎన్ రాధాకృష్ణ బాధ్యతల స్వీకరణ



మందమర్రి సెప్టెంబర్ 3 (వాయిస్ టుడే): మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ గా ఎన్ .రాధాకృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ జిఎం గా పనిచేస్తున్న జి.దేవేందర్ 45 రోజుల పాటు సెలవులపై విదేశాలకు వెళ్లడంతో కార్పోరేట్ ఎస్టేట్ జిఎంగా కొనసాగుతున్న రాధాకృష్ణను మందమర్రి కి బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఓ టు జి ఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భూ శంకరయ్య, ఐ ఈ డి ఎస్ ఈ కిరణ్ కుమార్, మందమర్రి ఏరియా అన్ని డిపార్ట్మెంట్ల హెచ్ ఓ డి లు పుష్పగుచ్ఛం అందజేసి ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. మందమర్రి ఏరియా యొక్క స్థితిగతులను అన్ని డిపార్ట్మెంట్ల హెచ్ ఓ డి లు జి.ఎం కి వివరించారు.



## ఎస్ జి ఎఫ్ క్రీడల్లో సత్తా చాటిన ఐపీఎస్ విద్యార్థులు

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్-03 వాయిస్ టుడే: మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో మూడు రోజులపాటు జరిగిన మండల స్థాయి క్రీడల్లో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ కనబర్చి సత్తా చాటారు. మండల ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో అండర్ పద్నాలుగు సంవత్సరాల బాలికలు మొదటి బహుమతి, అండర్ పద్నాలుగు సంవత్సరాల బాలురు మొదటి బహుమతి, వాలీబాల్ పోటీలలో అండర్ పద్నాలుగు సంవత్సరాల బాలికల విభాగంలో రెండో బహుమతి, అండర్ పదిహేడు బాలికలు రెండవ బహుమతి సాధించారు. అలాగే ఖో-ఖో పోటీలలో అండర్ పదిహేడు సంవత్సరాల విభాగం బాలికలు మొదటి బహుమతి గెలుపొందగా అండర్ పద్నాలుగు సంవత్సరాల బాలికల విభాగంలో రెండవ బహుమతి గెలుపొందారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపాల్ కృష్ణ ప్రియా విద్యార్థులను అభినందించారు. చదువుతో పాటు క్రీడలలో ఆసక్తి కనబ రిచి రాణించాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం,శివ, సతీష్,మమత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## విద్య ద్వారానే సామాజిక ప్రగతి

హుజూర్ నగర్ సెప్టెంబర్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి) ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద వర్గాల పిల్లలను చదువు ద్వారా గొప్ప వారిని చేసిన మహనీయుడు గోవిందు నాయక్ అని ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎస్సీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానంద గౌడ్ అన్నారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టియు ఆధ్వర్యంలో హుజూర్నగర్ కౌండిన్య ఫంక్షన్ హాల్ లో తాళ్ల మల్కాపురం ప్రధానోపాధ్యాయులు స్వర్గీయ గోవింద నాయక్ సంతాప సభలో వారు పాల్గొని మాట్లాడారు. మారుమూల తండాలోని పేద కుటుంబంలో జన్మించిన గోవింద నాయక్ గొప్ప ఉపాధ్యాయునిగా ఎదిగి ఆదర్శప్రాయుడుగా నిలిచారని వారు కొనియాడారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయుల ఫోరం సూర్యపేట జిల్లా ప్రతినిధులు వెంకటేష్ ఉపేందర్ తదితరులు గోవింద నాయక్ కుటుంబానికి 63 వేల రూపాయల చెక్కుఅందించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టియు ఉపాధ్యక్షుడు కే వి సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి నాగేశ్వరరావు, గిరిజన ఉపాధ్యాయ సంఘం నాయకుడు ధరావత్ మోతిలాల్, మండల విద్యాధికారులు చత్రు నాయక్, సైదా నాయక్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు సువర్ణ ,నాగమణి ఎస్టియుతో పాటు వివిధ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## యాదవ కమ్యూనిటీ హాలుకు మ నిధుల మంజూరికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హామీ



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- రాయగిరిలో గల మల్లికార్జున గుడికి బోనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సందర్శించి స్వామివారి ఆశీస్సులు తీసుకొని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం యాదవ సంఘం అధ్యక్షులు మచ్చ రాజు విన్నపం మేరకు 200 కుటుంబాల మేరకు యాదవ కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని విన్నవించారు. దానికి స్పందించి ఎమ్మెల్యే కుంభం వెంటనే మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి రాయగిరి యాదవుల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఖమ్మం భద్రాచలం కోఆర్డినేటర్ పి. ప్రమోద్ కుమార్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూర వెంకటేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ పొత్తశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ యాదవ సంఘం ఉపాధ్యక్షులు మేడపైన మల్లేష్ యాదవ్ యాదాద్రి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్ జిల్లా మాజీ కార్యదర్శి ఎం డి పసిహుద్దీన్ బత్తిని జితేందర్మేకల వెంకటేష్ కొత్త మల్లేష్ కొత్త జాంగిర్ మల్ల పోయిన శ్రీశైలం అందే దశరథ ముద్ద ఉపేందర్ వల్లాల శేఖర్ శ్రీపతి నరసింహ ఔశెట్టి నవీన్ కొత్త సాయి కొత్త భరత్ కొత్త శ్రీశైలం మెడబోయినయాదగిరి మల్ల పోయిన మల్లయ్య చిన్న మహేష్ మల్లబోయిన లింగస్వామి ఔశెట్టి శ్రీశైలం ఈదులకంటి మల్లేష్ మెడబోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## కులమతాలకతీతంగా గ్రంధాలయ చైర్మన్ అవేజ్ చిస్తి స్వామివారికి అన్న వితరణ చేయడం సంతోషకరం

### - యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని కిసాన్ యూత్ వినాయక మండపం దగ్గర యాదాద్రి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి ఆధ్వర్యంలో అన్నప్రసాదం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హనుమంతరావు,డిసిపి అక్షాంష్ యాదవ్ లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా హిందూ ముస్లిం భాయి భాయి అనే విధంగా గత 15 సంవత్సరాల నుంచి గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించడం ఆనందదాయకమన్నారు.15 సంవత్సరాల నుంచి మట్టి వినాయకుని పెట్టి పర్యావరణ కాపాడే విధంగా చేస్తున్నారని అదేవిధంగా అందరూ కూడా మట్టి వినాయకుడిని పెట్టి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. భువనగిరి మున్సిపాలిటీ లో 350 విగ్రహాలు పెట్టారని ప్రతినిత్యం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అన్నదాన కార్యక్రమం వినాయకునికి ప్రత్యేక ఇష్టమని అన్నారు. ఐదో తారీకు వినాయకుని నిమజ్జనాలకు జిల్లా వ్యాప్తంగా అన్ని రకాల బందోబస్తు చేశామని తెలిపారు దీనికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లొ మందుల సామెల్ కుమారుడు మందుల సూర్య,మున్సిపల్ కమిషనర్. పట్టణ సీఐ రాజేష్, చందా మహేందర్.గంగ తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి ఎమ్మెల్యే ఎమ్మెల్యే కుంభం సహకారంతో ఎల్ ఓ సి అందజేత..

### కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి సహకారంతో 2,25,000 ఎల్ ఓ సి అందజేయడం జరిగిందని భువనగిరి బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ పేర్కొన్నారు. ఈ మేరకు భువనగిరి మున్సిపల్ పట్టణంలోని 8వ వార్డు సీతా నగర్ కీ చెందిన తాటికాయల నర్సింగ్ రావు అనారోగ్యం కారణంగా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ స్థానిక ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకుపోగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో 2 లక్షల 25 వేల ఎల్ఓసి చెక్కును మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అధ్వర్యంలో ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి,చామల కిరణ్ కుమార్ రెడ్డి పార్లమెంట్ సభ్యుల చేతుల మీదుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నర్సింగ్ రావుకు అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎల్ఓసికి సహకరించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి కీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఎల్లవేళల రుణపడి ఉంటామని కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపే శివ కుమార్, ఉడత రమేష్, సిరిపంగ ప్రశాంత్, కూర నాగేందర్ పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట పట్టణంలోని పలు వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో పలు వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. బీసీ కాలనిలో లో గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం పాల్గొని వచ్చిన భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు, బీసీ కాలనీ భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ప్రసాదం స్వీకరించారు.



## నూతన మూల్యాంకన విధానం బోధనకు గొడ్డలి పెట్టు లాంటిది

**ఎస్టీయు రాష్ట్ర కార్యదర్శి డి. విద్యాసాగర్**

వాయిస్ టుడే(గన్నవరం): రోజురోజుకీ ప్రభుత్వ పాఠశాలలో కొత్తగా ప్రవేశపెడుతున్న మార్పులన్నీ ఉపాధ్యాయుల బోధన సమయాన్ని తగ్గిస్తున్నాయని ఉపాధ్యాయుడిని తరగతి గదికి దూరం చేస్తున్నాయని ఉపాధ్యాయుడి విద్యార్థి భాగస్వామ్యాన్ని తగ్గిస్తుందని ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు విద్యార్థులు విద్యా ప్రమాణాలను పెంచడానికి కాకుండా ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు విశ్వాసం తగ్గించేందుకు అధికారులు తెలివితేటలు ఉపయోగిస్తున్నారు తప్ప ప్రభుత్వ పాఠశాల పై వీరికి చిత్తశుద్ధి లేదని ఎస్టీయు రాష్ట్ర కార్యదర్శి డి.విద్యాసాగర్ ప్రభుత్వాన్ని విమర్శించారు. బుధవారం విద్యాసాగర్ గన్నవరం మండలంలో సమస్యల సేకరణ, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా దావాజీ గూడెం, అల్లాపురం,చింతలపేట,చెంచుల కాలనీ,దుర్గాపురం, కేసరపల్లి, సుందరయ్య నగర్ పాఠశాలలను సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దావాజీ గూడెం నందు ఉపాధ్యాయులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మదింపు విధానంలో భాగంగా తెచ్చిన అసెస్మెంట్ పుస్తకాల పేరిట మౌఖిక పరీక్షల్లో విద్యార్థి ప్రతిస్పందనల నమోదు కోసం ఉపాధ్యాయులు వందలాది పేజీలు రాయవలసి ఉంటుందని పరీక్షలు పూర్తి అయిన 10రోజుల వరకూ ఇవి రాయడానికి సమయం కావాలని ఇంకా బోధన చేయడానికి సమయం ఎక్కడదని పేద విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడతామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వాలు చేయదగిన పని ఇది కాదని వెంటనే మూల్యాంకన పుస్తకాల్లో మార్పులు చేపట్టాలని ఒకటి, రెండు తరగతులకు ఓఎంఆర్ బబ్లింగ్ ఉండకూడదని అపార్ ఐడి, పేపర్ కోడింగ్ బబ్లింగ్ తీసేయాలని మౌఖిక పరీక్ష ను ముందు పద్ధతిలోనే తరగతి గదిలో వారి ప్రతిస్పందన ఆధారంగా మార్కులు వేసే పద్ధతి ఉండాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే ఉన్నత పాఠశాలల్లో నూతనంగా ప్రవేశపెట్టిన విద్యాశక్తి ప్రోగ్రాం పై స్పష్టత లేకుండా అదనపు తరగతుల నిర్వహించాలని మౌఖిక ఆదేశాల ద్వారా ఉపాధ్యాయులపై ఒత్తిడి చేయడం సమంజసం కాదని విద్యాశక్తి ప్రోగ్రాం ని బహిష్కరిస్తున్నామని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఎస్టీయూ జిల్లా నాయకులు దోవరి సురేష్, బోకినాల శ్రీధర్,మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మోట్రూ ఆనంద్ కుమార్ రావెళ్ళ ఆనంద్ కుమార్ , ఆర్థిక కార్యదర్శి చిమటా కృష్ణారావు, ,ప్రధానోపాధ్యాయులు మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## గర్రెపల్లి మోడల్ స్కూల్‌ను పర్యవేక్షించిన డి ఐ ఈ ఓ, కల్పన

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా సెప్టెంబర్-03 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ ను డి ఐ ఈ ఓ కల్పన సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా డిఐఈఓ కల్పన మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులతో మమేకమై సిలబస్ ప్రాక్టికల్స్, ఎగ్జామినేషన్ గురించి తగు సూచనలు,సలహాలు చెప్పారు. అనంతరం ప్రాక్టికల్ ల్యాబ్ లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా,గోల్డి బల్బీర్ కౌర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీకి వీధిదీపాలు అందించిన మాజీ సర్పంచ్ కర్నాటి నాగిరెడ్డి

హుజూర్ నగర్ సెప్టెంబర్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ నియోజకవర్గం గరిడేపల్లి మండలం సర్వారం గ్రామంలో కొన్ని నెలలుగా వీధి దీపాలు వెలగడం లేదు దాంతో రాత్రి వేళల్లో ప్రజలు బయటకు వెళ్లాలంటే భయపడే పరిస్థితి ఏర్పడింది. వానాకాలం కావడంతో రాత్రి వేళ పాములు తేళ్లు లాంటి విష పురుగులు బయటికి వస్తున్నాయి. రాత్రి సమయంలో వీధి దీపాలు వెలగకపోవడంతో ఇండ్ల నుండి బయటకు వెళ్లాలంటే గ్రామ ప్రజలు భయపడుతున్నారు ఇదే విషయమై గ్రామ ప్రజలు సర్వారం మాజీ సర్పంచ్ కర్నాటి నాగిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా. ఆయన తన సొంత ఖర్చులతో 100 ఎల్ ఈ డి వీధి దీపాలు గ్రామంలో వెంటనే వేయాలని పంచాయతీ కార్యదర్శి నాగరాజు మరియు సిబ్బంది సిద్దయ్య తిరపయ్యకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బారెడ్డి గోవిందరెడ్డి, ఆతుకూరి వెంకటేశ్వర్లు, దొంతగాని ఎల్లయ్య, సిద్ధం వెంకటేశ్వర్లు, బుడిగ నాగేశ్వరరావు, మామిడి ఉపేందర్,బుడగె రమేష్, సోషల్ మీడియా. పి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ నగర్‌లో మహా అన్నదానం

హుజూర్ నగర్ సెప్టెంబర్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణంలో మూడవ వార్డులో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణ్ కుమార్ దేశ్ముఖ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు భక్తులు అశేష సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించడం జరిగింది.

# గని ప్రమాద ఘటనల్లో కారుణ్య వారసులకు డిగ్రీ విద్యార్హత ఉంటే గ్రేడ్-3 క్లర్క్ పోస్టులు

**గుర్తింపు కార్మిక సంఘంతో జరిగిన నిర్మాణాత్మక సమావేశం మేరకు నిర్ణయం**

**త్వరలోనే ద్వైపాక్షిక, త్రైపాక్షిక ఒప్పందాల అనంతరం ఉత్తర్వుల విడుదల**

**సిఎండి ఎన్ బలరాం ఆదేశాల జారి**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 3: గని ప్రమాదాల్లో మరణించిన ఉద్యోగుల వారసులకు ఇచ్చే కారుణ్య నియామకాల్లో పట్టభద్రులైన అభ్యర్థులకు క్లరికల్ గ్రేడ్-3 పోస్టులను ఇవ్వడానికి యాజమాన్యం అంగీకరించింది. ఈ మేరకు గుర్తింపు కార్మిక సంఘంతో జరిగిన 51 వ నిర్మాణాత్మక సమావేశంలో జరిగిన చర్చల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో త్వరలోనే సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తో యాజమాన్యం ద్వైపాక్షిక ఒప్పందం, అనంతరం డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో త్రైపాక్షిక ఒప్పందం చేసుకోనుంది. అనంతరం దీనికి సంబంధించిన ఉత్తర్వులు వెలువడనున్నాయి.



గతంలో ఈ విద్యార్హత కలిగిన వారు జనరల్ అసిస్టెంట్గా మాత్రమే పనిచేసే అవకాశం దక్కేది. అయితే 2009 లో జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం టెక్నికల్ డిగ్రీలైన మైనింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్ ఇంజినీరింగ్, డిప్లొమా(మైనింగ్ / మెకానికల్ / ఎలక్ట్రికల్), ఐటీఐ(ఎలక్ట్రికల్/ ఫిట్టర్ / వెల్డర్) కోర్సులు పూర్తి చేసిన వారికి విద్యార్హతల కు తగిన ఉద్యోగాలు కల్పించడానికి అంగీకరించారు.

తాజాగా డిగ్రీ అర్హతను కూడా చేర్చి గ్రేడ్ -3 క్లర్కు ఉద్యోగాలను కల్పించడానికి నిర్ణయించడం జరిగింది. అయితే ఒకవేళ మరణించిన ఉద్యోగి కుటుంబంలో అర్హులైన టెక్నికల్ డిగ్రీ ఉన్న వారసులు లేనిపక్షంలోనే డిగ్రీ అర్హత ఉన్న వారిని గ్రేడ్ 3 క్లర్కు పోస్టు అభ్యర్థిత్వానికి పరిశీలించడం జరుగుతుంది.

**ఇదీ నేపథ్యం**

ఈ ఏడాది జూన్ 27వ తేదీన జరిగిన డైరెక్టర్ (పర్సనల్) స్థాయి నిర్మాణాత్మక సమావేశంలో గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ చేసిన ప్రతిపాదనపై యాజమాన్యం స్పందించి ఒక అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ వారు ఈ అంశంపై లోతుగా చర్చించి నివేదికను సమర్పించారు.

దీనిపై సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ సానుకూలంగా స్పందిస్తూ ఇకపై గని ప్రమాదాల్లో మృతి చెందిన కార్మికుల పట్ల సానుభూతితో స్పందించి వారి కుటుంబంలో డిగ్రీ విద్యార్హతలు గల వారసులకు గ్రేడ్ 3 క్లర్కు పోస్టు కు అర్హత కలిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే జరగబోయే ద్వైపాక్షిక, త్రైపాక్షిక ఒప్పందాల అనంతరం ఉత్తర్వులు వెలువడనున్నాయి.

సంస్థలో గ్రేడ్ 3 క్లర్కు పోస్టుల లభ్యతను బట్టి కంపెనీ వీరికోసం నిర్వహించే ప్రత్యేక పరీక్షలో డిగ్రీ అర్హత గల వారసులు పాల్గొనాల్సి ఉంటుందని పరీక్షలో పాసైన వారు మాత్రమే గ్రేడ్ 3 క్లర్కు పోస్టుల నియామకానికి అర్హత సాధిస్తారు. గ్రేడ్ 3 క్లర్కు పోస్టుల అర్హత పరీక్షలో ఉత్తీర్ణులు కాని వారసులను క్యాటగిరి ఒకటి జనరల్ అసిస్టెంట్ గా గుర్తిస్తూ ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుంది.

# క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలి

**డివైఎస్ఓ జంగపల్లి వెంకట నరసయ్య**

వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 4 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల కేంద్రంలో ఈరోజు క్రీడా సమాఖ్య మండల స్థాయి పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీల నిర్వహణకు హుస్నాబాద్ ప్రాంతం వేదికగా మారనున్నట్లు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి జంగపల్లి వెంకట నరసయ్య చెప్పారు... రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగంలో మౌలిక వసతులతో పాటు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా క్రీడ మైదానాలు, స్టేడియాల నిర్మాణం కు ప్రభుత్వాలు విశేష కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు... దీంతో అనేక పోటీలకు వేదికగా హుస్నాబాద్ మరియు అక్కన్నపేట మండలాలు స్టేడియాల నిర్మాణాలు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు... రానున్న రోజుల్లో మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలు, అసోసియేషన్, ఖేలో ఇండియా తదితర పోటీలు అన్ని ఇక్కడే నిర్వహించుకోనున్నట్లు చెప్పారు.

క్రీడాకారులు ప్రతిభతో పాటు చక్కటి క్రీడా స్ఫూర్తిని చాటాలని జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి జంగపల్లి వెంకట నరసయ్య కోరారు... అక్కన్న పేట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన పాఠశాల క్రీడా సమాఖ్య మండల స్థాయి క్రీడా పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలని, అప్పుడే సమాజంలో చక్కటి గుర్తింపు గౌరవం లభిస్తుందని పేర్కొన్నారు.. . అక్కన్నపేట మండల విద్యాధికారి గుగులోతు రంగా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముందుగా క్రీడాకారులచే గౌరవ వందనం స్వీకరించారు.. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య మాట్లాడుతూ క్రీడాకారుల కు రాష్ట్ర ప్రభుత్వం అనేక విధాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు, అందులో భాగంగానే క్రీడ పాలసీని తీసుకువచ్చినట్లు ఆయన చెప్పారు.. క్రీడల్లో రాణించే వారికి అనేక ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నట్లు ఆయన



చెప్పారు క్రీడాకారుల సంక్షేమం కోసం రాష్ట్ర రవాణా మరియు సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ విశేషంగా కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. కాగా ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో జయరాం నాయక్ ఎస్ఐ ప్రశాంత్, అక్కన్నపేట మండల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సంధ్య, అనంతుల జ్యోతి, చంద్రశేఖర్ ఉపాధ్యాయులు చింతకింది శ్రీనివాస్ నోముల చంద్రారెడ్డి గంగుల మల్లేశం, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఓం ప్రకాష్ రెడ్డి, రవి, డేవిడ్, రమ, లింగేశ్వరి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు... అనంతరం పోటీలను జిల్లాక్రీడల అభివృద్ధి అధికారి జంగపల్లి వెంకట నర్సయ్య లాంఛనంగా ప్రారంభించారు.......

**క్రీడాకారులు రాణించాలి ...**

జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్... కేడం లింగమూర్తి ..

అక్కన్నపేట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన పాఠశాలల క్రీడా పోటీలలో పాల్గొని క్రీడాకారులను అభినందించారు... ఈ సందర్భంగా క్రీడాకారులు చక్కటి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి అందరి దృష్టిని ఆకర్షించి సమాజంలో చక్కటి గౌరవం గుర్తింపు కలిగేలా మెలగాలని ఆకాంక్షించారు. లింగమూర్తి వెంట జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి వెంకట నరసయ్య,పబ్లిక్ ప్రాసిక్యూటర్, సీనియర్ న్యాయవాది చిత్తారి రవీందర్, హుస్నాబాద్ మాజీ కౌన్సిలర్ చిత్తారి పద్మ ఎంఈఓ రంగ స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్య తదితరులు పాల్గొన్నారు...



## గణేష్ లడ్డూ వేలంపాటలో 2.10 లక్షలు!

**కైవసం చేసుకున్న నీలం లత - శ్రీనివాసు దంపతులు**

వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 03 బోడుప్పల్ : వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చెంగిచర్ల క్రాంతి కాలనీ రోడ్ నం.1లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో లడ్డూ వేలంపాట ఘనంగా జరిగింది. నిష్ట,నియమాలతో పూజలు చేసిన 25 కేజీల గణేశుడి ప్రసాద లడ్డూ కోసం భక్తులు పోటీ పడ్డారు. ప్రతి సంవత్సరం జరుగుతున్న ఈ వేలంపాటకు భక్తులు, స్థానికులు విశేషంగా హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆసక్తికరంగా సాగిన పోటీలో చివరికి నీలం లత-శ్రీనివాసులు దంపతులు రూ.2,10,000/-కి 25 కేజీల గణేశుడి లడ్డూను కైవసం చేసుకున్నారు. విజయం సాధించిన అనంతరం మంగళ వాయిద్యాల నడుమ, కుటుంబ సభ్యులతో కలిసి లడ్డూను ఇంటికి తీసుకువెళ్లిన దంపతులను స్థానికులు, భక్తులు అభినందించారు. గణనాధుని ఆశీస్సులు ఎల్లప్పుడూ వీరిపై వర్షించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కాలనీ పెద్దలు, స్థానిక నాయకులు, గణనాధుని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దంపతులను ఘనంగా సత్కరించారు. ఉత్సవ కమిటీ సభ్యులు కూడా నీలం లత - శ్రీనివాసులు కుటుంబ సేవాభావాన్ని ప్రశంసిస్తూ,గణనాధుని కటాక్షం ఎల్లప్పుడూ వీరిపై ఉండాలని ఆకాంక్షించారు.

# బాలికల వసతి గృహాన్ని తరలించవద్దని దళిత సంఘాల ఆధ్వర్యంలో వినతి

**హుస్నాబాద్ షెడ్యూల్ కులాల వసతి గృహాన్ని ఇంజనీరింగ్ కళాశాల వసతిగృహంగా మార్చిన అధికారులు**

వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 4 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో డిపో రోడ్ లో గత 40 సంవత్సరాలుగా షెడ్యూల్ కులాల ఎస్సీ బాలికల వసతి గృహం నడుస్తుంది అయితే ఇప్పుడు ఇంజనీరింగ్ కళాశాల కు అప్పగించడంపై దళిత సంఘాల జేఏసీ చైర్మన్ బత్తుల చంద్రమౌళి ఆవేదన వ్యక్తం చేశారు గత కొన్ని సంవత్సరాలుగా ఎస్సీ షెడ్యూల్ కులాల వసతి గృహంగా పిల్లలు చదువుకోవడానికి మరియు హాస్టల్ ను ఉపయోగించుకోవడానికి అనువుగా ఉండేదని కానీ ఇంజనీరింగ్ కళాశాలకు అప్పగించే ఉద్దేశంతో పిల్లలను ఇక్కడి నుండి వేరే చోటికి తరలించారని మరి పట్టణంలో చాలా హాస్టల్లో ప్రైవేటు బిల్డింగ్ లో నడుస్తున్న కూడా ఈ హాస్టల్ ని ఎందుకు తీసుకుంటున్నారని ప్రైవేటు బిల్లింగ్ వాడుకోవచ్చు కదా అని డిమాండ్ చేశారు గత పాలకులు మాజీ ఎమ్మెల్యేలు దాదాపు చాలా సంవత్సరాల నుంచి కూడా ఈ వసతి గృహాన్ని ఎప్పుడు కూడా ఎక్కడికి తరలించలేదని



మరియు బాలికల వసతి గృహాన్ని తరలించే ఆలోచన కూడా వారు చేయలేదని మరిప్పుడు వసతి గృహాన్ని ఇంజనీరింగ్ కళాశాల వారు స్వాధీనం చేసుకుంటే మరి ఎస్సీ బాలికల వసతిగృహం పరిస్థితి ఏంటి అని మరి భవిష్యత్తులో ఎస్సీ బాలబాలికలకు షెడ్యూల్ కులాలకు వసతి గృహాలు లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఎస్సీ పేద పిల్లలకు అన్యాయం జరుగుతుందని వివిధ గ్రామాల నుంచి హుస్నాబాద్ పట్టణానికి వచ్చి ఎస్సీ బాలికల హాస్టల్ లో ఉంటూ చదువుకుంటున్నారని వారిని అర్ధాంతరంగా తరలించడం అన్యాయమన్నారు ఎస్సీ బాలికల వసతి గృహంలో చదువుకునే పిల్లలంతా పేదవారని కనీసం తినడానికి తిండి లేని పేదవారని అలాంటి వారికి అన్యాయం చేయవద్దని అంతేకాకుండా ఆర్డీవో మరెక్కడైనా బిల్డింగును ఎంచుకోవాలని ఎస్సి బాలికలకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోమని మీ హాస్టల్లో వేరే వారికి ఇవ్వవద్దని ఈ సందర్భంగా తెలియజేశారు మరియు మా ఎస్సీ హాస్టల్ మాకే ఉండాలని వేరే వారికి కేటాయించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఈ విషయమై రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లు లక్ష్మణ్ కుమార్ కు మరియు జిల్లా కలెక్టర్కు మరియు షెడ్యూల్ కులా ల రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ అందరికీ విషయం తెలియజేస్తామని వినతిపత్రాన్ని అందిస్తామని తెలియజేశారు అంతేకాకుండా ఎస్సీ బాలికల వసతి గృహానికి కనీసం కాంపౌండ్ వాల్ లేదని రక్షణ కవచం కూడా లేదని వెంటనే కాంపౌండ్ వాల్ని ఏర్పాటు చేసి హాస్టల్ నుంచి స్కూలుకు వెళ్లాలంటే ఆర్టీసీ బస్సు ఆగడం లేదని పిల్లలు ఆరోపిస్తున్నారని వెంటనే డిపో మేనేజర్ కూడా ఏ స్కూలు అయితే పిల్లలు చదువుతున్నారు వారికి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరదామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు గడిపేకొమరయ్య గణేష్ కోహెడ రాజు అందాస్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాట వేయండి

**ఉపాధ్యాయుల సేవను వెలకట్టలేం**

**పాఠశాల విద్యలో జిల్లా ఆదర్శంగా నిలవాలి**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు**

కరీంనగర్,సెప్టెంబర్ 03(వాయిస్ టుడే): విద్యారంగంలో ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని,అవకాశాన్ని వినియోగించుకొని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఉపాధ్యాయులు తల్లి లాంటి వారని, వారు పిల్లలను ఆదరించి చక్కటి విద్యాబుద్ధులు నేర్పాలని అన్నారు. చాలామంది పేద,మధ్యతరగతి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు వస్తారని, వారికి సేవ చేసే అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. వేలాదిమంది భవిష్యత్తును సన్మార్గంలో నడిపే అవకాశం ఉపాధ్యాయులకు ఉందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు గ్రామాలలో ఇంటింటికి వెళ్లి పాఠశాలల్లో తమ పిల్లల విద్యా విషయాలను వివరించాలని,తద్వారా హాజరు శాతాన్ని మరింతగా పెంచుకోవచ్చని అన్నారు. ఉపాధ్యాయులు 100 శాతం పాఠశాలకు హాజరైతే విద్యార్థుల హాజరు కూడా అదేవిధంగా నమోదవుతుందని అన్నారు.పాఠశాల విద్యలో జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలపాలని కోరారు. అవార్డు స్వీకరించిన వారు మాత్రమే కాకుండా చాలామంది ఉపాధ్యాయులు తమ సేవలను గోప్యంగా అందిస్తున్నారని అన్నారు. వారందరికీ అభినందనలు తెలిపారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయులు విద్యార్థులను గమనిస్తూ ఉండాలని, వారు ఎలాంటి ఒత్తిళ్లకు లోనవ్వకుండా చూసుకోవాలని అన్నారు.చెడు అలవాట్ల బారిన పడకుండా సంరక్షించాలని సూచించారు.విద్యార్థులను తల్లిలా ఆదరిస్తూ సన్మార్గంలో నడిపించాలని అన్నారు.అనంతరం ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 43 మంది ఉపాధ్యాయులకు,ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 17 మంది ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందజేశారు.రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులను సత్కరించారు.గత విద్యా సంవత్సరం 10వ తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించిన 95 ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు గోడ గడియారాలను బహుమతులుగా అందజేశారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సృజనాత్మకతతో ఈ గడియారంలో పాఠశాల విద్యలో అవలంబించాల్సిన 12 అంశాలను సూచికలుగా పొందుపరిచి రూపొందించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో ఇటీవల ప్రవేశపెట్టిన "లాంగ్వేజ్ లాంతర్న్" (ఇంగ్లీష్/ హిందీ/ తెలుగు క్లబ్)కు సంబంధించిన లోగోను ఆవిష్కరించారు



## అపార భగీరథుడు కేసీఆర్.. కెసిఆర్‌పై సిబిఐ కేసుల..?

**బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి**

వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 03 బోడుప్పల్ : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి మంద సంజీవరెడ్డి, బుధవారం నాడు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ప్రస్తావిస్తూ బీడు భూముల్లో నీళ్లు పారించి తెలంగాణ రాష్ట్రాన్ని అన్నపూర్ణగా తీర్చిదిద్దిన అపర భగీరదుడు కేసీఆర్ పై సీబీఐ కేసులు వేస్తారా? కేసీఆర్ వ్యవసాయ రంగంలో చేసిన సంస్కరణలతో తెలంగాణ, దేశానికి అన్నపూర్ణగా నిలిచిందని, ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం కోసం కేసీఆర్ రేయింబవాళ్లు శ్రమించారని, దీని వలన లక్షలాది రైతులకు నీరు అందుబాటులోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కెసిఆర్ ను బద్నాం చేయడానికి కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. కేసీఆర్ పై కాంగ్రెస్ కక్కుతున్న విషాన్ని తెలంగాణ ప్రజలందరూ.గమనిస్తున్నారని సరైన సమయంలో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం ప్రజలు చెబుతారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ మీసాల కృష్ణ, సీనియర్ నాయకులు, కొత్త రవి గౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పనులు పరిశీలించిన సుడా చైర్మన్

**గణేష్ నిమజ్జనం కోసం అత్యవసరంగా కేటాయించిన పనులు అధికారులు వెంటనే పూర్తి చేయాలన్న సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి**

కరీంనగర్, సెప్టెంబర్ 03(వాయిస్ టుడే): గణేష్ విగ్రహాలు నిమజ్జనానికై తరలి వెళ్తున్న క్రమంలో రోడ్డులల్లో గుంతలు పూడ్చడానికి వివిధ నిమజ్జన ప్రాంతాలలో చదును చేసి మొరం మరియు డస్ట్ పోయడానికి సిసి రోడ్డు లలో కూడా గుంతలు పూడ్చడానికి మున్సిపల్ సాధారణ నిధులనుండి అత్యవసరంగా టెండర్లు పిలిచి కేటాయించిన 60 లక్షల డెబ్బై అయిదువేల రూపాయల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కోరారు. విద్యానగర్ శ్రీరాంనగర్ కాలనీలో జరుగుతున్న పనులను పరిశీలించారు.సమయం తక్కువ ఉన్నందున రాత్రి పగలు అని చూడకుండా వెంటనే పూర్తి చేయాలని పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లను ఫోన్ ద్వారా పురమాయించారు.



## ఎలగందల్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

కరీంనగర్ రూరల్ ,సెప్టెంబర్ 03 (వాయిస్ టుడే): కొత్తపల్లి మండలం ఎలగంధల్ గ్రామంలోని మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడు టీ శ్రీనివాస్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపిక అయ్యారు. జిల్లా విద్యాశాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా,బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్నారు.



## శ్రీ పోచమ్మ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**కార్యక్రమలో పాలు పంచుకున్న బీసీ సిటిజన్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్**

హుజురాబాద్ సెప్టెంబర్ 3 (వాయిస్ టుడే): పోతిరెడ్డి పేట గ్రామంలోని పోచమ్మ వాడలో శ్రీ పోచమ్మ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాయకుని గ్రామ పౌరుడు తెలంగాణ బీసీ సిటిజన్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ సందర్శించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోతిరెడ్డి పేట గ్రామంలో ప్రజలందరూ గత వారం రోజుల నుండి గణనాధుని పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేస్తూ గ్రామ ప్రజల పూజాఫలము ఫలించి ఆ గణనాధుని దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ ఎలాంటి విఘ్నాలు లేకుండా ఆయురారోగ్యములతో, సుఖశాంతులతో జీవించినట్లు చూడాలని ఆది దైవాన్ని వేడుకున్నారు. పోతిరెడ్డి పేట గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ అష్టైశ్వర్యములతో సౌభాగ్యవంతంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అదే విధంగా గ్రామ ప్రజలందరూ తామంతా ఒకటి అని ఐకమత్యాన్ని చాటుతూ కలసి మెలిసి గణనాధుని పూజలు నిర్వహించడము సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ చందుపట్ల రాజేందర్, మంతెన సురేందర్, మామిడి రమేష్, కంకణాల విష్ణు, కంకణాల వినయ్, కె విష్ణు, గాజుల కుమారస్వామి, ఎలుక పెల్లి నవీన్, ఎలకపల్లి మనీ, ఎం కృష్ణ, డి అభిషేక్ మరియు భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా కొనసాగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 3: గణేష్ నవరాత్రి ఉత్సవాలు బోయినపల్లి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఘనంగా కొనసాగుతున్నాయి. మండల కేంద్రంలోని శ్రీనగర్ కాలనీలో శ్రీనగర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద ఒకే డ్రెస్ కోడ్ తో మహిళలు గణనాధునికి కుంకుమ పూజ నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణనాధునికి పూజలు చేసి అన్నదానంలో పాల్గొన్నారు



## దమ్మuంటే కేంద్రం ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురా ఎం పి అర్వింద్

**బి ఆర్ ఎస్,బీజేపీ ఒక్కటే**

- **నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి**
- **కొండూరు,పెద్ద వాల్గోట్, గాడ్కోల్, వాడి వరద భాధితులను పరామర్శించిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి**
- **వరద భాదితులకు అన్ని వసతులు కల్పిస్తున్నాం**
- **ఇండ్లు కూలిన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం**
- **అందరికి అండగా ఉంటాం: రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి**

సిరికొండ,ధర్పల్లి, సెప్టెంబర్ 3: గత నెల 28 న భారీ వర్షాలు పడడంతో ధర్పల్లి మండలం లోని వాడి గ్రామనికి పెద్ద ఎత్తున వరద వచ్చి చాలా అస్తి నష్టం జరిగింది. దొంగలు పడ్డక కుక్కలు మొరిగినట్లు అంత అయిపోనంక వాడి గ్రామానికి వెళ్లి ఎం పి అర్వింద్ వెళ్లి, రాష్ట్ర ప్రభుత్వం పైన బురద చల్లడం మంచిది కాదని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. వరద నష్టం పైన పంట, కరెంట్, ఇరిగేషన్,రోడ్డు ఎంత నష్టం జరిగిందో అంచనా వేసి కేంద్రానికి పంపుతమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. అపుడు నీకు దమ్ము వుంటే కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తి నష్ట పరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు.

నిజామాబాదు నియోజకవర్గం సిరికొండ,ధర్పల్లి మండలంలోని పెద్ద వాల్గోట్, చిన్న వాల్గోట్, కొండూరు, గాడ్కోల్, పాకాల,తుంపల్లి, వాడి, నడిమి తండా వరద భాదితులను నిజామాబాద్ రూరల్ డాక్టర్ భూపతి రెడ్డి పరామర్శించారు. వరద భాదితులను అందరిని ఆదుకుంటున్నామని, వారికి నిత్యావసర వస్తువులు బియ్యం, పప్పులు, బట్టలు ఇస్తున్నామని అన్నారు. ఇండ్లు కూలిపోయినవారి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఎమ్మెల్యే తెలిపారు. వరద భాదితులను అన్ని విధాలుగా ఆదుకోంటామని అన్నారు.ఇప్పటికి అన్ని శాఖల అధికారులు ప్రాథమికంగా వరద నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వనికి పంపించారాని అన్నారు.నష్టం పరిహారం రాగానే భాధితులకీ ఇస్తామని అన్నారు. గ్రామాల్లోని వరద భాదితులను ప్రతి ఒక్కరిని మాట్లాడిస్తు, వారికి ధైర్యం చెప్పారు, అన్ని రకాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట పీసీసీ డెలికెట్ శేఖర్ గౌడ్,డీసీసీ డెలికెట్ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నవీన్ గౌడ్, రవి, బాలరాజ్, మాజీ ఎంపీటీసీ ఎర్రన్న, నిజామాబాద్ రూరల్ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్,సీనియర్ నాయకులు రాజారెడ్డి, సాయిలు, రాము,ప్రవీణ్ రెడ్డి,వివిధ గ్రామం శాఖ అధ్యక్షులు నర్సారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, కిషోర్,శ్రీధర్,కాంగ్రెస్ కార్యకర్తలు,వివిధశాఖల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## నాగార్జునసాగర్ డ్యాం ఈ ఈ గా సీతారాం

నాగార్జునసాగర్ సెప్టెంబర్ 3 వాయిస్ టుడే ప్రతినిధి: నాగార్జునసాగర్ డ్యాం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా సీతారాం బుధవారము పదవి బాధ్యతలు చేపట్టారు, ఇప్పటివరకు నాగార్జునసాగర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తూ నా మల్లికార్జున రావు, సూపర్డెంట్ ఇంజనీర్ గా పదోన్నతి పొందడంతో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మిర్యాలగూడ లో విధులు నిర్వహిస్తూ,బదిలీపై సాగర్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా సీతారాం పదవి బాధ్యతలు చేపట్టారు,ఈ సందర్భంగా సాగర్ ప్రాజెక్టులో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది,ఈ ఈ,సీతారాం కు శాలువతో ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా ఈ ఈ మాట్లాడుతూ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా నాగార్జునసాగర్ ప్రాజెక్టు కు పదవి బాధ్యతలు స్వీకరించడం చాలా సంతోషకరమని అన్నారు,బాధ్యతలు అప్పగించిన ఉన్నత అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు. తెలిపారు,ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

**భక్తులకు సౌకర్యాలు కల్పించాలి**

**అధికారులకు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి ఆదేశం**

మానకొండూరు, సెప్టెంబర్ 03(వాయిస్ టుడే): ఏర్పాటువినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మానకొండూర్ గ్రామపంచాయతీ ఆవరణలో నిమజ్జనం ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులు,రాజకీయ పక్షాల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు లేక్ వ్యూ వద్ద మూడు పెద్ద క్రేన్లతో పాటు చిన్న క్రేన్లను అందుబాటులో ఉంచుతున్నట్టు ఆయన చెప్పారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. వినాయక నిమజ్జనానికి విచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. మంచినీరు,వైద్య సేవలు కల్పిస్తామని ఆయన చెప్పారు.అన్ని శాఖల అధికారులు ఇక్కడే అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తారని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,డీపీఓ,మానకొండూర్ ఎంపీడీవో, తహశీల్దార్, వివిధ శాఖల అధికారులతోపాటు మానకొండూరు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి,మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాసరెడ్డి, తాళ్లపల్లి నరేష్, మడుపు ప్రేమ్ కుమార్, కొండ సురేష్, ఇర్ఫాన్, మాతంగి సహదేవ్ పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
గురువారం, 4 సెప్టెంబరు 2025



## ఆర్టీవో నూతన భవన నిర్మాణానికి కృషి

### రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ పడాల రాహుల్

హుజురాబాద్ సెప్టెంబర్ 3 (వాయిస్ టుడే): హుజురాబాద్ లో ఆర్టీవో నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తానని రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ పడాల రాహుల్ అన్నారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని కేసి క్యాంప్ లోగల ఆర్టీవో కార్యాలయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వేణు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఎంవిఐ కార్యాలయాన్ని పరిశీలించిన అనంతరంఆయన మాట్లాడుతూ హుజురాబాద్ డివిజన్ పరిధిలోని ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి నూతన ఆర్టీవో భవన నిర్మాణం కొరకు రాష్ట్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్తానని, వీలైనంత త్వరగా ల్యాండ్ అలొకేషన్ చేపించి భవన నిర్మాణం ప్రారంభించి పూర్తి చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చల్లూరు రాహుల్, అర్జున్, గౌతమ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి తోపాటు యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## దివంగత నేతకు ఘన నివాళి

జమ్మికుంట సెప్టెంబర్ 3 (వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత మహానేత తుమ్మేటి సమ్మిరెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుమ్మేటి సమ్మిరెడ్డి రెండుసార్లు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా చేసి కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుల అండదండలతో పేద బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేసిన నాయకుడిగా గుర్తింపు పొందారు అని, ఆయన ఆఖరి శ్వాస వరకు ప్రజల సంక్షేమం కోసం పరితపించిన నాయకుడని,పేద ప్రజల ఆరాధ్య దైవం అని కొనియాడారు. అనంతరం పట్టణం లోని శివాలయం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నేతలు సుంకరి రమేష్, పొనగంటి మల్లయ్య, సాయిని రవి, ఎం డి సలీం, బండారి కుమార్, మహిళా నాయకురాలు పుదరి రేణుక శివకుమార్ గౌడ్ మరియు పలువురు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నమో మిషన్ వందే గోమాతరం గౌరవ అధ్యక్షులుగా కరుణాకర్



వేములవాడ, సెప్టెంబర్ 3 (వాయిస్ టుడే) : గోమాత రక్షణే ధ్యేయంగా, ప్రతి భారతీయుని కర్తవ్యంగా, గోమాతలను కాపాడే రక్షకులుగా నమో మిషన్ వందే గోమాతరం అనే సంస్థ నిర్వాహకులు వీర మద్వి ఆచారి ఫౌండర్ గా నిర్వహిస్తున్న ఆర్గనైజేషన్ బుధవారం రోజున ఉమ్మడి కరీంనగర్ జిల్లాకి పలువురుని నియమించింది. ఇందులో భాగంగా వేములవాడ నియోజకవర్గం గౌరవ అధ్యక్షులుగా ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నియోజకవర్గం అధ్యక్షులు తొగరి కరుణాకర్ పసునూరి గోత్రం దవస్య కిరణ్ హేమా నామధేయస్య హనీష్ణామలై ఉన్నారా కు బాధ్యతలు అప్పజేప్పింది. ఈ సందర్బంగా కరుణాకర్ మాట్లాడుతూ గోమాతల రక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని, నాపై పూర్తి నమ్మకంతో ఈ గౌరవ అధ్యక్షులు బాధ్యతలు అప్పజెప్పిన వీర మద్వి ఆచారికి, జిల్లా బాధ్యులు సలీమ్ లకు ధన్యవాదాలు తెలిపారు.

## వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి - ఏఎస్పి శేషాద్రిని రెడ్డి



వేములవాడ, సెప్టెంబర్, (వాయిస్ టుడే): వేములవాడలో జరిగే వినాయక నిమజ్జనానికి పోలీస్ శాఖ తరపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వేములవాడ ఏఎస్పి శేషాద్రి ని రెడ్డి తెలిపారు సుమారు 200 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ప్రజలు శాంతియుత వాతావరణం లో నిమజ్జనం జరుపుకోవాలని పోలీసు వారికి సహకరించాలని నిమజ్జనం ఏర్పాట్లు మొత్తం సీసీ కెమెరా పర్యవేక్షణలో నిర్వహించబడతాయని శాంతి భద్రతలకు ఎవరైనా ఆటంకం కలిగిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఏఎస్పి శేషాద్రిని రెడ్డి తెలిపారు

# జమ్మికుంట ప్రజలకు గొప్ప శుభవార్త చెప్పిన దక్షిణ మధ్య రైల్వే

### - ఇకపై జమ్మికుంటలో ఆగనున్న దక్షిణ్, రాయపూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ రైళ్లు

### బండి సంజయ్ విజప్తి మేరకు రైలును ఆపేందుకు రైల్వేశాఖ నిర్ణయం

### కేంద్ర మంత్రి, రైల్వే శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలిపిన బండి సంజయ్

### బండి సంజయ్ కి కృతజ్ఞతలు చెబుతున్న కరీంనగర్ పార్లమెంట్ ప్రజలు





జమ్మికుంట సెప్టెంబర్ 3 (వాయిస్ టుడే): జమ్మికుంట మరియు పరిసర ప్రాంత ప్రజలకు దక్షిణ మధ్య రైల్వే గొప్ప శుభవార్త చెప్పింది. హైదరాబాద్ నుండి హజ్రత్ నిజాముద్దీన్ (దక్షిణ్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ ట్రైన్ నెంబర్ 12721), హజ్రత్ నిజాముద్దీన్ నుండి హైదరాబాద్ (ట్రైన్ నెంబర్ 12722), సికింద్రాబాద్ నుండి రాయపూర్ వరకు (రాయపూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్, ట్రైన్ నెంబర్ 12771) రైళ్లు ఇకపై జమ్మికుంటలో ఆగనున్నాయి. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవతో రైల్వే శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ నుండి హజ్రత్ నిజాముద్దీన్ బయలుదేరే రైలు అర్ధరాత్రి 1.34 నిమిషాలకు జమ్మికుంటకు చేరుకుంటుంది. ఒక నిమిషం తరువాత జమ్మికుంట నుండి బయలుదేరుతుంది. తిరిగి హజ్రత్ నిజాముద్దీన్ నుండి హైదరాబాద్ వెళ్లే రైలు రాత్రి 11.19 గంటలకు జమ్మికుంటలో ఆగుతుంది. ఒక నిమిషం తరువాత తిరిగి హైదరాబాద్ బయలుదేరుతుది. అట్లాగే సికింద్రాబాద్ నుండి రాయపూర్ వెళ్లే రైలు రాత్రి 1.04 నిమిషాలకు జమ్మికుంటలో ఆగుతుంది. ఒక నిమిషం తరువాత రాయపూర్ బయలుదేరుతుంది. ఈ మూడు రైళ్లు ఏ రోజు నుండి జమ్మికుంటలో ఆగుతాయనే విషయాన్ని ఒకటి, రెండ్రోజుల్లో దక్షిణ మధ్య రైల్వే శాఖ నోటిఫికేషన్ జారీ చేయనుంది. వాస్తవానికి గతంలో ఈ రై ఎక్స్ ప్రెస్ ను జమ్మికుంటలో ఆపేలా చర్యలు తీసుకోవాలని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు గత కొన్నేళ్లుగా కోరుతున్నారు. దీనిని ద్రుష్టిలో పెట్టుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పలుమార్లు కేంద్రం ద్రుష్టికి తీసుకెళ్లారు. సాధ్యాసాధ్యాలపై రైల్వే శాఖ ఉన్నతాధికారులతో చర్చించారు. రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో స్వయంగా మాట్లాడారు. తప్పనిసరిగా జమ్మికుంటలో ఆగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన రైల్వేశాఖ తాజాగా ఈ మూడు రైళ్లను జమ్మికుంటలో ఆపాలని నిర్ణయిస్తూ కేంద్ర మంత్రి కార్యాలయానికి సమాచారమిచ్చారు. రైల్వే శాఖ నిర్ణయంపట్ల బండి సంజయ్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైల్వే శాఖ అధికారులకు క్రుతజతలు చెప్పారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రయాణీకులకు ఎంతో ప్రయోజనం కలుగనుందని పేర్కొన్నారు. మరోవైపు జమ్మికుంట మీదుగా ఆయా ప్రాంతాలకు ప్రయాణించే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు బండి సంజయ్ కుమార్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.



## ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 3 (వాయిస్ టుడే) : రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పూజా కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకొన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారని, జిల్లా పరిదిలో ప్రజలు, పోలీస్ అధికారులు, సిబ్బంది తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది. ముఖ్యంగా జిల్లా పోలీసు శాఖ సూచించిన మేరకు ఆయా మండపాల నిర్వాహకులు, యువత జాగ్రత్తలు తీసుకోవడం కనిపించిందని, ఇదేరీతిలో నిమజ్జనం రోజు వరకు ప్రతి ఒక్కరు పోలీస్ వారికి సహకరించాలని ఎటువంటి ఆటంకాలు లేకుండా నిమజ్జన శోభయాత్ర నిర్వహించుకోవాలని ప్రజలకు ఎస్పీ తెలిపారు. పోలీస్ పోలీస్ కార్యాలయంలో గత ఏడూ రోజులుగా విశేష పూజలు అందుకున్న గణనాథుని శోభయాత్రను ఎస్పీ ప్రారంబించగా గణపతి దేవుని ప్రతిమను డప్పు వాయిద్యాలతో, పోలీస్ అధికారులు సిబ్బంది, పిల్లలు, మహిళల కోలాటం ఆట పాటలతో అందరు ఆనందోత్సవ నృత్యాలతో కోలాహలం మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి మానేరు నదిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య,సి.ఐ లు , ఆర్ఐలు, ఎస్.ఐ లు, కార్యాలయ సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రతిఒక్కరు సేవా కార్యక్రమాలు చేపట్టాలి

తొర్రూరు, సెప్టెంబర్ 3 వాయిస్ టుడే : పుట్టినరోజు సందర్భంగా ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాలు చేయాలని డిస్టిక్ జిఎల్టి కోఆర్డినేటర్ డాక్టర్ వేలూరు శారద అన్నారు.బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవాతరుణి క్లబ్ అధ్యక్షురాలు లయన్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి ఆధ్వర్యంలో ఫాస్ట్ ప్రెసిడెంట్,డిస్టిక్ సోసియో మెడికల్ అసిస్టెన్స్ ఫర్ టీనేజ్ గర్ల్స్ మెంబర్ లయన్ వజినపల్లి శైలజ పుట్టినరోజు సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గరుత్మంతునికి వెండి కిరీటం అందజేసి, పట్టణంలోని ప్రభుత్వ హాస్పటల్ లో అల్పాహార వితరణ, వావిలాల యూపిపిఎస్ పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు వాటర్ బాటిల్స్, పెన్నులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవా తరుణి సభ్యులు వారి పుట్టినరోజు, పెళ్లిరోజున పలు రకాల సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, సమాజంలో అవసరార్థులు ఎక్కడ ఉన్నా వారికి వీలైనంతవరకు ముందుండి సహాయ సహకారాలు అందిస్తున్నారని,పుట్టినరోజు జరుపుకుంటున్న శైలజతో కేక్ కటింగ్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్ పర్సన్ లయన్ దామెర సరేష్,జోన్ చైర్ పర్సన్ లయన్ వజినపల్లి దీప,లయన్ ఉమా రెడ్డి, డాక్టర్లు గిరి ప్రసాద్, శంకర్, మిరాజ్, ప్రియాంక, నందన,సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ఘనత కాంగ్రెస్‌దే



తొర్రూరు, సెప్టెంబర్ 3 వాయిస్ టుడే : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్న ఘనత కాంగ్రెస్ దేనని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అన్నారు. శాసనసభలో బీసీ బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం ఏకగ్రీవంగా ఆమోదించిన నేపథ్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్.. బీసీలను అణగదొక్కారని మండిపడ్డారు. సవరణ బిల్లులను తెచ్చి బీసీలకు రాజకీయంగా సుస్థిర స్థానం కల్పిస్తున్న ఘనత కాంగ్రెస్ దేనన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు చిత్తశుద్ధితో పనిచేశారని చెప్పారు.కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, అధికారం లోకి వచ్చిన తర్వాత ఆ హామీని నెరవేర్చిందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని చోట్లా కాంగ్రెస్ జెండా ఎగరాలన్నారు. ఈ సమావేశంలో ఏఎంసి డైరెక్టర్ కంచర్ల వెంకటాచారి,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్,కాంగ్రెస్ నాయకులు చెవిటి సధాకర్, మంగళపల్లి రామచంద్రయ్య, తాళ్లపల్లి బిక్షం గౌడ్,దొంగరి శంకర్, కల్లూరి కుశాల్, వెన్నెం సోమిరెడ్డి,దేవేందర్ రాజు, వెలుగు మహేశ్వరి, మహేష్ యాదవ్,రాణి, అనిత, రమేష్ నాయక్, తూర్పాటి రాంబాబు, మేఘ్య నాయక్,చంటి, కాసర్ల రవి, కుంభం మహేష్, సాగర్, మనోహర్, నరహరి పాల్గొన్నారు.

## ఆశావర్కర్లకు వేతన పెంపు చేయాలి

### ఆశావర్కర్ల సంఘం(ఐఎన్టీయూసీ) రాష్ట్ర అధ్యక్షురాలు మైముద

### ఆరోగ్య శాఖ మంత్రిని కలిసి వినతి పత్రాన్ని సమర్పణ



హనుమకొండ, వాయిస్ టుడే: రాష్ట్రంలో పనిచేస్తున్న ఆశావర్కర్లకు వేతన పెంపు చేయాలని ఆశావర్కర్ల సంఘం (ఐఎన్టీయూసీ) రాష్ట్ర అధ్యక్షురాలు మైముద రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రిని కోరారు. బుధవారం ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఆశావర్కర్ల సంఘం నాయకులు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మైముద మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో గత 20 సంత్సరాలుగా ప్రజలకి, వైద్య ఆరోగ్య శాఖకి మధ్య వారదులుగా పని చేస్తున్న తాము డిపార్ట్‌మెంట్ మరియు ప్రభుత్వ పథకాల అమలు పనినీ విజయవంతంగా పూర్తి చేస్తూమని, రాష్ట్రంలోని ప్రతీ జిల్లాలో ప్రతి ఆశావర్కర్ సుమారుగా 12 గంటలు పని చేస్తున్నారని తెలిపారు. అయినప్పటికీ ఇన్సెంటివ్ తరహాలో పారితోశకం రూ.9750 మాత్రమే ఇస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పెరుగుతున్న ధరలకి అనుగుణంగా మాకు జీతలు పెంచడం లేదు కానీ పెద్దజీతాలు తీసుకునే వారికీ %ణూ,జుూ×ూఖీ% లాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారని అన్నారు. ఇంతగా శ్రమిస్తున్న మాకు మాత్రం అటువంటి సౌకర్యాలు లేవని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు మాతో వెట్టి చాకిరి చేయించుకున్నాయనీ గుర్తించిన ఆనాటి ప్రతిపక్ష పార్టీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆశావర్కర్లకు వేతన కోతలు లేకుండా ఫోన్ రీఛార్జ్ బిల్లుతో 9900 రూపాయలను ఫిక్సిడ్ గా వేస్తున్నారని, అదేవిధంగా 20 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నటువంటి జాబ్ చాట్ విడుదల చేశారు, అలాగే ఆశా రికార్డ్స్ కూడా ఇచ్చారని తెలిపారు. మరియు ఇంత చేసిన ఈ ప్రభుత్వానికి ఆశ వర్కర్ల అందరి తరపున కృతజ్ఞతలు తెలుపుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా మాకు ఇస్తున్నటువంటి వేతనాన్ని పరిశీలించి మాకు వేతన పెంపును ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన ప్రకారం మాకు 18000 జీతం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని మైముద తెలియజేశారు.

## డాక్టర్ సుగుణాకర్ రాజుకు చిరంజీవి ప్రతిభాసమ్మాన్ పురస్కారం



తొర్రూరు, సెప్టెంబర్ 3 వాయిస్ టుడే : వైద్యరంగంలో చేసిన విశేష సేవలకు గాను తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్, ప్రముఖ వైద్యుడు డాక్టర్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు కు అరుదైన గౌరవం దక్కింది. సుగుణాకర్ రాజు వైద్యరంగంలో చేసిన విశేష కృషికి గుర్తింపుగా రాజస్థాన్ కు చెందిన జీవన్ ఆశిష్ సమితి, హేమాక్షి పబ్లికేషన్ సంస్థలు 'చిరంజీవి ప్రతిభా సమ్మాన్' పురస్కారాన్ని ప్రధానం చేసింది. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పురస్కారాన్ని ప్రకటించగా అవార్డ్ ను రాజస్థాన్ లో అందుకోవాల్సి ఉండగా డాక్టర్ సుగుణాకర్ రాజు విధి నిర్వహణలో తల మునకలై ఉండటంతో ఆయన ఇంటికి పురస్కారాన్ని పంపించారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచడం, కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి వైద్యం అందించడం, ప్రసవాలు జరపడం, క్లిష్టమైన ఆపరేషన్లను విజయవంతం చేయడంలో సుగుణాకర్ రాజు కు మంచి పేరు ఉంది. పేద ప్రజలపై ఆయనకున్న ప్రేమ, సేవ చేయాలనే ప్రగాఢ వాంఛ, జీవనయానం ఎందరికో ఆదర్శప్రాయం.

బడుగు జీవులు, చుట్టూ ఉన్న గ్రామీణ, పట్టణ ప్రాంత పేదలు వైద్యం కోసం డాక్టర్ సుగుణాకర్ రాజునే ఆశ్రయిస్తుంటారు. జనగామ మాతా శిశు సంరక్షణ కేంద్రం సూపరిటెండెంట్ గా ఉన్న సమయంలో అత్యధిక డెలివరీలు చేసి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డులో చోటు సంపాదించారు. ప్రభుత్వం తరపున కలెక్టర్ల చేతుల మీదుగా పురస్కారాలు, పలు సంస్థల నుంచి అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా సుగుణాకర్ రాజు మాట్లాడుతూ పేద కుటుంబం నుంచి కష్టపడి వైద్యునిగా ఎదిగానని, ఈ పురస్కారం తన బాధ్యతను పెంచిందని, పేదలకు వీలైనంత మేర వైద్య సేవలు అందిస్తూనే ఉంటానని తెలిపారు. తొర్రూరు ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.



## జర్నలిస్ట్ కాలనీలో కుంకుమ పూజ

వాయిస్ టుడే- తొర్రూర్ సెప్టెంబర్ 3: తోరూర్ పట్టణ కేంద్రంలోని జర్నలిస్ట్ కాలనీలో వినాయక మండపం వద్ద కుంకుమ అర్చన పూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. జర్నలిస్టులు సమాజ సేవతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం సంతోషకరమని అన్నారు. జర్నలిస్టులు సొంతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని సమాజంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు పెంపొందించే విధంగా కృషి చేయాలని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజ్జాల చంద్రకళ, నన్నపురాజు మమత, పంజాల మమత, చేను అశ్విని, ఎనగందుల రాణి, సిరికొండ అరుణ, చీకటి సంధ్య రాణి జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.